15 . 04. 2026
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ
సంపుటి :07 సంచిక : 302 , పేజీలు : 12 వెల:రూ.5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH
తెలుగు దిన పత్రిక
www.velthuru.com
velthuru Newspaper

## వేసవి నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలి- మంత్రి సీతక్క

- రాష్ట్రవ్యాప్తంగా చలివేంద్రాల ఏర్పాటు పై అధికారులకు ఆదేశాలు



2లో

## నియోజకవర్గాల పునర్విభజన విషయంలో
# బీజేపీ కుట్రలు చేస్తోంది

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాపాలన సాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య మంత్రితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, తదితర నేతలు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వాధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం ప్రసంగించారు.

- అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సీఎం
- నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శ



**దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం :** పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని విమర్శించారు. గతంలో చేసిన అప్పులు చెల్లిస్తూ తప్పులు సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నామని అన్నారు. గత సర్కారు పాలనతో పోలిస్తే ఈ ప్రజా ప్రభుత్వంలో దళితులకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పేదలకు నాణ్యమైన విద్య కోసం :** సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేద్కర్ మార్గదర్శనం చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ, అంబేద్కర్ దేశానికి రెండు కళ్ల లాంటివారని కొనియాడారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారని, బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టామని, తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్

మిగతా 2లో



## ఆర్టికల్ 370 రద్దు తర్వాత పూర్తిగా
# అమల్లోకి రాజ్యాంగం

- డెహ్రాడూన్ పర్యటనలో ప్రధాని మోదీ
- ఢిల్లీ, డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్ ప్రారంభం
- హరిద్వార్‌లో జరగనున్న కుంభమేళా సందర్భంగా ఉత్తరాఖండ్‌ను శుభ్రంగా ఉంచాలని పిలుపు

డాక్టర్ బీఆర్అంబేద్కర్ ఆశయాల మేరకు రాజ్యాంగ గౌరవాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత దేశవ్యాప్తంగా రాజ్యాంగం పూర్తిగా అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచిందని కొనియాడారు. మంగళవారం ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమల్లో జాప్యం జరగడానికి వీల్లేదని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

'ఈ రోజు అంబేద్కర్ జయంతి. ఆయనకు నేను హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నా. అంబేద్కర్ సామాజిక న్యాయానికి జీవితాంతం పోరాడారు. అదే దిశగా ప్రభుత్వం పనిచేస్తోంది. మౌలిక వసతులు, పరిశ్రమల అభివృద్ధి ద్వారా సమగ్ర ప్రగతి సాధ్యం అవుతుంది. ఆర్టికల్370 రద్దు తర్వాత రాజ్యాంగం

మిగతా 2లో

## అంబేద్కర్ స్ఫూర్తితోనే మహిళా రిజర్వేషన్ల అమలు



2లో

- ప్రతి ఒక్కరూ మహిళా బిల్లుకు మద్దతివ్వాలి
- అణగారిన వర్గాల వెలుగు రేఖ అంబేద్కర్
- అంబేద్కర్ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం
- నిత్యం స్మరించాల్సిన మహనీయుడు బాబాసాహెబ్
- అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బీజేపీ ఎనలేని కృషి
- అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

## అంబేద్కర్ బాటలో
# 'ప్రజా ప్రభుత్వం'

- అంబేద్కర్ ఆశయ సాధనే ప్రభుత్వ సంకల్పం
- సామాజిక న్యాయమే మా విధానం: ఉపముఖ్యమంత్రి భట్టి
- రాజ్యాంగ నిర్మాతకు ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రుల ఘన నివాళి
- ఆకట్టుకున్న పర్యాటక ప్రదర్శనలు



2లో




2లో

## కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ: కేటీఆర్ కీలక ప్రకటన



3లో

## వామపక్ష తీవ్రవాదాన్ని మూలాలతో నిర్మూలించాం

- జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాద వ్యవస్థను గణనీయంగా బలహీనపర్చాం
- గాంధీ, పటేల్, మోదీ పుట్టిన నేలకు రావడం సంతోషంగా ఉంది
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- రాష్ట్రీయ రక్షా విశ్వవిద్యాలయం ఐదవ కన్వకేషన్ లో రాష్ట్రపతితో కలిసి పాల్గొన్న కేంద్ర మంత్రి

## అంబేద్కర్ అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్నారు: కవిత

- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన కవిత
- అంబేద్కర్ అంటేనే ధైర్యం అన్న కవిత
- తెలంగాణ ఏర్పడింది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే అన్న కవిత
- అంబేద్కర్ అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్నారు: కవిత



2లో

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతలు స్వీకారం

- కార్యక్రమానికి హాజరైన పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి



2లో

## కొండంత పని చేస్తున్నాం.. గడప గడపకూ చెప్పండి!

- అధికారం లేక విపక్షం విలవిల.. నిప్పు తొక్కిన కోతుల్లా ప్రవర్తన
- ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం
- కాంగ్రెస్ కార్యకర్తల కృషితోనే ప్రజా పాలన సాధ్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉద్ఘాటన

2లో





2లో

## రాజ్యాంగాన్ని బీజేపీ, ఆరెస్సెస్ ఆలోచనలు ధ్వంసం చేస్తున్నాయి

- కాషాయ పార్టీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోంది
- బీజేపీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోంది
- బంగాల్‌లో బీజేపీ ఓటు చోరీ చేసేందుకు మమతా ప్రభుత్వమే అవకాశం ఇచ్చింది రాహుల్ గాంధీ ఆరోపణలు

## బీహార్ నూతన ముఖ్యమంత్రిగా
# సామ్రాట్ చౌదరి



2లో

- బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన సామ్రాట్ చౌదరి
- రేపు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం
- కుష్వాహా సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి

# నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోంది

(మొదటి పేజీ తరువాయి..)

మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని, పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని వెల్లడించారు.

**తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టం :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని, దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో దామాషా ప్రకారం 50 శాతం సీట్లు పెంచుతామన్నారని తెలిపారు. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తామని స్పష్టం చేశారు.

**దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర :** కేంద్ర నిబంధనలు పాటిస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తారా సీఎం ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకోవడంపై పోరాడాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని అంబేద్కర్ చెప్పారని, రాజ్యాధికారం సాధించాలంటే సీట్ల సంఖ్య పెరగాలని డిమాండ్ చేశారు. దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర జరుగుతోందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసి చూపిన రాష్ట్రం తెలంగాణ అని, జనగణనతో పాటు కులగణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వివరించారు. "గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమం అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది. పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసింది. గతంలో చేసిన అప్పులు చెల్లిస్తూ తప్పులు సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నాం. వెనుక నుంచి గోతులు తవ్వేవారిని మీరే ఏదో ఒకటి చేయకపోతే నష్టం జరుగుతుంది. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోంది".

# ఆర్టికల్ 370 రద్దు తర్వాత పూర్తిగా అమల్లోకి రాజ్యాంగం

(మొదటి పేజీ తరువాయి..)

పూర్తిగా అమల్లోకి వచ్చింది. మావోయిస్టు ప్రభావిత జిల్లాలు కూడా ఇప్పుడు రాజ్యాంగబద్ధంగా పనిచేస్తున్నాయి. ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయాలని మన రాజ్యాంగం మన నుంచి ఆశిస్తోంది. ఉత్తరాఖండ్ దీనిని ముందుకు తీసుకువెళ్లి దేశానికి ఒక మార్గాన్ని చూపింది' అని ప్రధాని మోదీ తెలిపారు.

**'2029 నుంచే అమలు కావాలి'**

నాలుగు దశాబ్దాల నిరీక్షణ తర్వాత పార్లమెంట్ నారీశక్తి వందన్ అదినియం ఆమోదించిందని ప్రధాని మోదీ తెలిపారు. 'మన సోదరీమణులు, ఆడబిడ్డల సంక్షేమం, రక్షణ, ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం అనేది డబుల్ సర్కార్ అత్యధిక ప్రాధాన్యాల్లో ఒకటి. శాసనసభలు, లోక్‌సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఖరారయ్యాయి. అన్ని పార్టీలు ముందుకొచ్చి ఈ గొప్ప బిల్లుకు మద్దతు ఇచ్చాయి. మహిళలకు లభించిన ఈ హక్కు అమల్లో జాప్యం జరగడానికి వీల్లేదు. 2029లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయి. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతూ ఉంటాయి. 2029 నుంచే ఈ రిజర్వేషన్లు అమలు కావాలి. ఇది దేశంలో ప్రతీ సోదరి, ఆడబిడ్డ కోరిక. మాతృశక్తి ఆకాంక్షను గౌరవిస్తూ ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చర్చలు జరుగుతాయి. మహిళలకు సంబంధించిన ఈ పనిని అన్ని పార్టీలు కలిసి ఏకాభిప్రాయంతో పూర్తి చేయాలి' అని ప్రధాని మోదీ తెలిపారు.

**దేవభూమిని శుభ్రంగా ఉంచండి : ప్రధాని మోదీ**

హరిద్వార్‌లో జరగబోయే కుంభమేళాను వైభవోపేతంగా, దివ్యంగా, పరిశుభ్రంగా నిర్వహించాలని కూడా ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. 'ప్లాస్టిక్ సీసాల కుప్పలు, చెత్తా చెదారం దేవభూమి పవిత్రతకు హాని కలిగిస్తున్నాయి. అందువల్ల, మన పుణ్యక్షేత్రాలైన దేవభూమి ప్రదేశాలను పరిశుభ్రంగా, అందంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. వచ్చే ఏడాది హరిద్వార్‌లో కుంభమేళా కూడా జరగనుంది. ఈ విశ్వాస సంగమాన్ని దివ్యంగా, వైభవంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దేం దుకు మనం అన్ని విధాలా కృషి చేయాలి' అని ప్రధాని మోదీ తెలిపారు.

**'ఏడాది పొడవునా టూరిజం అవసరం'**

ఉత్తరాఖండ్‌లో 12 నెలల పర్యటకం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమని ప్రధాని తెలిపారు. ముఖ్యంగా శీతాకాలంలో కూడా పర్యటకులను ఆకర్షించేలా రాష్ట్రం ముందుకు వస్తోందని చెప్పారు. వింటర్ టూరిజం, వింటర్ స్పోర్ట్స్, డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు ఉత్తరాఖండ్ ప్రముఖ కేంద్రంగా మారుతోందని పేర్కొన్నారు. ప్రధాని తన 2023 పర్యటనలో కైలాస్, ఓం పర్వత్ సందర్శించిన విషయాన్ని గుర్తుచేశారు. అప్పటి నుంచి యాత్రికుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. స్థానికులకు ఉపాధి అవకాశాలను పెంచిందని తెలిపారు. ఉత్తరాఖండ్ సహజ అందాలను, పవిత్రతను కాపాడితేనే పర్యటకం దీర్ఘకాలంగా అభివృద్ధి చెందుతుందని ప్రధాని పేర్కొన్నారు. దిల్లీ–డెహ్రాదూన్ ఎకనామిక్ కారిడార్ వల్ల ఈ రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం ఆరు గంటల నుంచి సుమారు 3 గంటలకు తగ్గనుంది. 213 కిలోమీటర్ల పొడవైన 6 వరుసల ఎకనామిక్ కారిడార్‌ను 12వేల కోట్లతో నిర్మించారు. మొదట సహారన్‌పూర్‌లో ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా నిర్మించిన ఎలివేటెడ్ సెక్షన్‌లో వన్యప్రాణుల కారిడార్‌ను ప్రధాని పరిశీలించారు. సహారన్‌పూర్, డెహ్రాదూన్ వీధుల్లో రోడ్ షో నిర్వహించారు. డెహ్రాదూన్ సమీపంలోని మా దత్ కాళీ ఆలయంలో ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అంబేద్కర్ స్ఫూర్తితోనే మహిళా రిజర్వేషన్ల అమలు

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14 :** మహిళలకు సమానత్వ హక్కు కోసం పోరాడిన మహనీయుడు రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టబోతోందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ బిల్లుకు మద్దతు తెలపాలని కోరారు. మంగళవారం రోజున అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆ మహనీయుడి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. అణగారిన వర్గాల ప్రజల వెలుగు రేఖ... అంటరానితనాన్ని పాతాళానికి తొక్కి కుల రక్కసిని కూకటివేళ్లతో పెకలించేందుకు తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మేధావి. భారత ప్రజాస్వామ్యానికి దిక్సూచి... రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్. అణగారినవర్గాల ఆత్మగౌరవ సూచిక అంబేద్కర్ అంటూ ఐక్యరాజ్యసమితి ప్రశంసించిందంటే అంబేద్కర్ ఎంత గొప్పవాడో అర్థం చేసుకోవాలి. ప్రతి ఒక్కరూ నిత్యం స్మరించుకోవాల్సిన మహనీయుడు అంబేద్కర్. ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం. అత్యంత నిరుపేద కుటుంబంలో పుట్టి కిరోసిన్ దీపాల వెలుగుల్లో కష్టపడి చదువుకుని ప్రపంచమే గర్వించే స్థాయిలో గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మేధావి అంబేద్కర్. మన పొరుగు దేశాలతోసహా ప్రపంచంలోని ఎన్నో దేశాల్లో ప్రజాస్వామ్యానికి భంగం కలుగుతూ రాచరిక పాలన కొనసాగుతున్న పరిస్థితుల్లో.... 140 కోట్ల భారత్ నేడు అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థగా వర్ధిల్లుతుందంటే అది అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగమే. స్త్రీ సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు. అంబేద్కర్ స్ఫూర్తితోనే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని నరేంద్రమోదీ ప్రభుత్వం నిర్ణయించింది. పార్లమెంట్ లో ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా ఈ బిల్లుకు మద్దతివ్వాలని కోరుతున్నా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బీజేపీ ఎనలేని కృషి చేస్తోంది. నాకు ప్రధాని పదవి రావడం అంబేద్కర్ పెట్టిన భిక్షేనని నిండు పార్లమెంట్ లో ప్రకటించిన ఆయనపట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్న నేత ప్రధానమంత్రి నరేంద్రమోదీ. ప్రధాని బాధ్యతలు చేపట్టిన వెంటనే అంబేద్కర్ గౌరవార్థం ఆయన పుట్టిన, చదువుకున్న, నివసించిన, మరణించిన ప్రాంతాలను "పంచ తీర్థాలు"గా తీర్చి దిద్ది గౌరవించారు. అట్లాగే న్యూ ఢిల్లీ లోని జన్‌పథ్ ప్రాంతంలో డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ కోసం మరొక భవనాన్ని కూడా నిర్మించారు. ప్రభుత్వ అధికారిక డిజిటల్ సేవల కోసం "భీమ్ "యాప్ ను ప్రారంభించి అంబేద్కర్ ప్రతిష్టను చిరస్మరణీయం చేశారు. అంబేద్కర్ ను గౌరవించడమంటే ఆయన గొప్పదనాన్ని భావితరాలకు తెలియజేయడమే కాదు.. ఆయన ఆశయాలను కొనసాగించడం. బీజేపీ అదే బాటలో నడుస్తోంది. దళిత, గిరిజన వ్యక్తులను రాష్ట్రపతిగా, బీసీ వ్యక్తిని ప్రధానిగా చేసి అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళుతోంది.

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతలు స్వీకారం



**ఖమ్మం జిల్లా వెలుతురు ఏప్రిల్ 14:** ఖమ్మం డీసీసీ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్..పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఘన స్వాగతం పలికిన డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ.. కాంగ్రెస్ శ్రేణులు... భారీ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్.. కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క.. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులుపిసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. కాంగ్రెస్ ఎప్పుడూ అండగా నిలచినజిల్లా ఖమ్మం జిల్లా బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్త గా ఉన్న పివి నరసింహా రావు దేశ ప్రధాని అయ్యారు ఇది ఒక్క కాంగ్రెస్ కే సాధ్యంగ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలి కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాము రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్టు మార్చేందుకు కుట్రలు చేస్తుంటే అడ్డుకున్న పార్టీ కాంగ్రెస్ రాహూల్ గాంధీ పోరాటం ఫలితంగా కులగణన చేశారు. కాంగ్రెస్ పార్టీ లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారు. భట్టివిక్రమార్క పాదయాత్ర చరిత్రలో నిలచిపోయింది. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారు. ఆర్థిక మంత్రి భట్టివిక్రమార్క లెక్కలు కూడికలతో సతమతమవు తున్నారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నాడు. మీరు పాదయాత్ర కాదు పండి పొర్లినా రాష్ట్ర ప్రజలు క్షమించరు. అప్పులు చేసి ఫాం హౌస్‌లో పండారు . పాదయాత్ర కు ముందు మీ చెల్లి అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పండి. సంతోష్ రావు ఎలా సంతోషంగా ఉన్నాడో హరీష్ రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో మీ చెల్లే చెబుతుంది.పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారు. పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్న వచ్చే ఎన్నిక కాదు ఆతరువాత వచ్చే ఎన్నికల లలో కూడా కాంగ్రెస్ దే విజయం చేతనైతే అడ్డుకోండి ఎన్నికల సమయంలో రేవంత్, భట్టివిక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తున్నారు. ఖమ్మం నుంచే కాంగ్రెస్ విజయం ప్రారంభం. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తాము

## రాజ్యాంగాన్ని బీజేపీ, ఆరెస్సెస్ ఆలోచనలు ధ్వంసం చేస్తున్నాయి: రాహుల్

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14 :** బంగాల్ అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గరపడుతున్న తరుణంలో రాజకీయాలు వేడెక్కాయి. అధికార, విపక్షాలు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, బీజేపీ ఆరెస్సెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విద్వేషంతో నిండిన బీజేపీ, ఆరెస్సెస్ ఆలోచనలు రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నాయని ఆరోపించారు. కాషాయ పార్టీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని విమర్శించారు. బంగాల్‌లోని ఉత్తర్‌దినాజ్‌పూర్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ గాంధీ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

"బంగాల్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ పోరులో బీజేపీ పార్టీ ఉంది. వారిది విద్వేషపూరిత భావజాలం, హింసను ప్రేరేపిస్తారు. వారి ప్రధానమంత్రి కూడా ఒక రాజీ పడిన వ్యక్తి, అలాంటి వారి గురించి మాట్లాడాల్సిన అవసరమే లేదు. అదేవిధంగా, బంగాల్‌లో టీఎంసీ పార్టీ కూడా ఉంది. ఈ టీఎంసీ పార్టీయే బీజేపీకి దారి చూపిస్తోంది. ఒకవేళ టీఎంసీ తన బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించి ఉంటే, మీకు సరైన ఉపాధిని కల్పించి ఉంటే, ద్వేషాన్ని వ్యాప్తి చేయకుండా ఉండి ఉంటే, అప్పుడు ఇక్కడ బీజేపీకి చోటే ఉండేది కాదు. అసలు బంగాల్‌లో బీజేపీ ఎక్కడా కనిపించేది కూడా కాదు."

**'బీజేపీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోంది'**

మరోవైపు, బీజేపీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోందని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. బంగాల్‌లో బీజేపీ ఓటు చోరీ చేసేందుకు సీఎం మమతాబెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వమే అవకాశం ఇచ్చిందని దుయ్యబట్టారు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన టీఎంసీ, ఆ పని చేయలేకపోయిందని విమర్శలు గుప్పించారు. ఐదు లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని సీఎం మమతా వాగ్దానం చేశారని, అయితే, రాష్ట్రంలో మాత్రం 84 లక్షల మంది యువత నిరుద్యోగ భృతి కోసం దరఖాస్తు చేసుకున్నారని ఆయన గుర్తుచేశారు.

## కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ: కేటీఆర్ కీలక ప్రకటన

- ఏప్రిల్ 20న కేసీఆర్ అధ్యక్షతన జగిత్యాలలో బహిరంగ సభ నిర్వహించనున్నట్టు కేటీఆర్ వెల్లడి
- ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించబోతున్నట్టు ప్రకటన

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14 :**మే, జూన్ నెలల్లో ప్రత్యక్ష పోరాటాలను ప్రారంభించనున్నట్టు వెల్లడి వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటించింది. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై రాబోయే పోరాటాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అధినేత కేసీఆర్ హాజరుకానున్నారని కేటీఆర్ తెలిపారు. అనంతరం ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించబోతున్నట్టు వెల్లడించారు. మే, జూన్ నెలల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలపై తొలుత దృష్టి సారించబోతున్నట్లు స్పష్టం చేశారు.

కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఏయే ప్రాంతాల్లో ఏయే హామీలు ఇచ్చారో, తిరిగి అదే ప్రాంతాల్లో సభలు పెట్టి ప్రజలకు వాస్తవాలను వివరిస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయాల కోసమే వాడుకుందని మండిపడ్డారు. అంబేద్కర్ పార్లమెంటుకు వెళ్లకుండా అడ్డుకోవడమే కాకుండా, ఆయనకు భారతరత్న ఇవ్వడంలోనూ, పార్లమెంటులో ఫొటో పెట్టడంలోనూ కాంగ్రెస్ నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించకుండా గేట్లు వేస్తే, తాము హెచ్చరించిన తర్వాతే గేట్లు తెరుచుకున్నాయని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీలు మోసపోయారని, వెయ్యికి పైగా గురుకులాల్లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఈ అరాచక పాలనపై బీఆర్ఎస్ గట్టిగా నిలదీస్తుందని అన్నారు.

## అంబేద్కర్ అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్నారు: కవిత

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14 :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఫోరమ్ ఆధ్వర్యంలో కవిత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంబేద్కర్ అంటేనే ధైర్యం అని అన్నారు. పేదల తలరాతను మార్చగలిగే శక్తి భారత రాజ్యాంగానికి ఉందని పేర్కొన్నారు. అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్న అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం ప్రయత్నిద్దామని పిలుపునిచ్చారు. ఈరోజు తెలంగాణ ప్రత్యేక తెలంగాణగా ఏర్పడిందంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే అని పేర్కొన్నారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 3 లేకపోతే, ఆ రాజ్యాంగం మనకు శక్తిని ఇవ్వకపోతే తెలంగాణ ఉద్యమానికి నైతిక పునాది లేకపోయేదని అన్నారు. అంబేద్కర్ ఇచ్చిన ధైర్యంతో మనం ఈ ప్రభుత్వంపై కూడా పోరాడి పేదవారికి న్యాయం చేయాలనుకుంటున్నామని అన్నారు. ఈ భూమి మీద అంబేద్కర్ వ్యతిరకులు ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం రేవంత్ రెడ్డి మాత్రమేనని ఆరోపించారు. ప్రభుత్వానికి ఇప్పటికైనా బుద్ధి రావాలని కవిత అన్నారు.

## వేసవి నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలి- మంత్రి సీతక్క

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:** రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా భవన్ లో మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం తీవ్ర ఎండల పరిస్థితులు నెలకొన్నందున ప్రజలు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటికి రావడం నివారించాలని మంత్రి సూచించారు. అత్యవసర పనులు ఉంటే ఉదయం 6 గంటల నుండి 10 గంటల మధ్యలో పూర్తి చేసుకుని మిగిలిన సమయాల్లో ఇంటి వద్దే ఉండటం శ్రేయస్కరమని తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటికి రావాల్సి వస్తే తలకు టోపీ, తలపాగా పెట్టుకోవాలని, శరీరాన్ని ఎండ నుంచి రక్షించుకోవాలని సూచించారు.

ఈ జాగ్రత్తలు పాటించకపోతే వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉందనిపేర్కొన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పంచాయత్ రాజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీలు, మండల కేంద్రాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పంచాయత్ రాజ్ కమిషనర్ ద్వారా జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ చలివేంద్రాలు తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇక ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికులకు మంత్రి సీతక్క ప్రత్యేకంగా సూచనలు చేశారు. వేసవికాలంలోనే ఎక్కువగా పనులు జరుగుతున్న నేపథ్యంలో కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎండలో పని చేయాల్సి వస్తే తలకు తలపాగా ధరించడం, శరీరాన్ని కాపాడుకోవడం, సమీపంలో తాగునీరు ఉంచుకోవడం తప్పనిసరి అని చెప్పారు. పనిస్థలాల్లో మంచినీటి సదుపాయం కల్పించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో హాజరు నమోదు కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫేషియల్ రికగ్నిషన్ విధానం వల్ల కార్మికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అయినప్పటికీ ఆ నిబంధనలను అమలు చేయాల్సిన పరిస్థితి ఉందని, ఉపాధీ కూలీలు దీన్ని గమనించాలని కోరారు. మీ ఆరోగ్యం మీకే కాదు, ప్రభుత్వానికి కూడా ముఖ్యమే. కాబట్టి ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయాల్లో పనులు చేయకుండా, అవసరమైతే తగిన జాగ్రత్తలతో మాత్రమే పని చేయాలని మంత్రి సీతక్క సూచించారు.


### బీహార్ నూతన ముఖ్యమంత్రిగా

## సామ్రాట్ చౌదరి

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14 :** బీహార్ తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ నాయకుడు సామ్రాట్ చౌదరి రేపు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈరోజు నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీజేపీ శాసనసభా పక్షం సామ్రాట్ చౌదరిని తమ పార్టీ నేతగా ఎన్నుకుంది. దీనితో ఆయన రేపు ప్రమాణం చేయనున్నారు. మధ్యప్రదేశ్ మాజీ సీఎం, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ ఎన్నిక కోసం పరిశీలకుడిగా వచ్చారు. 1990లో ఆర్జేడీలో సామ్రాట్ చౌదరి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1999లో వ్యవసాయ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత ఆయన జేడీయూలో చేరారు. అనంతరం ఆయన బీజేపీలో చేరగా, కొన్నాళ్లకే 2018లో బీహార్ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2023 మార్చిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యారు. ఇప్పుడు బీహార్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన మొదటి బీజేపీ నేతగా ఆయన నిలవనున్నారు. ఆయన కుష్వాహా వర్గానికి చెందిన నాయకుడు. బీహార్‌లో యాదవుల తర్వాత కుష్వాహాల ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది. బీహార్‌లో ఇప్పటి వరకు ఈ వర్గానికి చెందిన నాయకుడికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం రాలేదు. సామ్రాట్ చౌదరిని పెద్ద నాయకుడిగా చేస్తానని బీహార్ ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ క్రమంలో తొలుత ఉపముఖ్యమంత్రిగా చేశారు. రేపు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## అంబేడ్కర్ బాటలో 'ప్రజా ప్రభుత్వం'

**హైడరాబాద్, వెలుతురు ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగానే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం పీవీ మార్గ్‌లోని 125 అడుగుల భారీ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో పాటు మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు బాబాసాహెబ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. సమానత్వం, సామాజిక న్యాయం ప్రాతిపదికన అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జయంతి వేడుకల సందర్భంగా పర్యాటక, పురావస్తు, భాషా సాంస్కృతిక శాఖలు, బుద్ధవనం ప్రాజెక్టు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన స్టాళ్లను ఉప ముఖ్యమంత్రి, మంత్రులు ప్రారంభించి.. సందర్శించారు. పర్యాటక రంగంలో తెలంగాణ వైభవాన్ని చాటిచెప్పేలా రూపొందించిన ఈ ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. పర్యాటకుల అభిరుచులకు, బడ్జెట్‌కు అనుగుణంగా అధికారులు నూతనంగా రూపొందించిన 'కస్టమైజ్డ్ టూర్ ప్యాకేజీలను' ఈ సందర్భంగా పరిచయం చేశారు. ఇందులో వారసత్వ, ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యటనలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు.. ప్రదర్శనలో భాగంగా పర్యాటక శాఖ నూతనంగా ప్రవేశపెట్టిన 'కారవాన్ పర్యాటకం' ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సకల సౌకర్యాలతో ప్రయాణించే ఈ వాహనాలు కుటుంబ సమేతంగా విహారయాత్రలకు వెళ్లేందుకు చక్కని అవకాశమని అధికారులు పేర్కొన్నారు. అలాగే అంతర్జాతీయ బౌద్ధ క్షేత్రం 'బుద్ధవనం' విశిష్టతను తెలిపే గ్యాలరీలు, బుద్ధుని బోధనల ప్రదర్శనలు ఆధ్యాత్మికతను చాటాయి. రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పలు కళారూపాలను ప్రదర్శించారు. సందర్శకులకు పర్యాటక ప్రాంతాల సమాచారంతో కూడిన ప్రత్యేక బుక్‌మార్క్‌లు, బ్రోచర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, టీజీటీడీసీ ఎండీ గౌతమి, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు నర్సింహారెడ్డి, హెరిటేజ్ డైరెక్టర్ అర్జున్ రావు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## కొండంత పని చేస్తున్నాం.. గడప గడపకూ చెప్పండి!

**ఖమ్మం వెలుతురు ఏప్రిల్ 14:** "గత పాలకులు గోరంత చేసి కొండంత చెప్పుకున్నారు.. కానీ మన ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేస్తున్నా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వెనుకబడి ఉన్నాం. కార్యకర్తలు నడుం బిగించి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ వివరించాలి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన జిల్లా, నగర కాంగ్రెస్ నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకరణ మహోత్సవంలో ఆయన మాట్లాడారు.

**కార్యకర్తలే ఈ ప్రభుత్వానికి పునాది..** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కొనసాగుతున్నది కార్యకర్తల ప్రభుత్వమని పొంగులేటి పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలనే తపనతో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని చెప్పారు. కార్యకర్తల కష్టం, పోరాట ఫలితంగానే నేడు మనం అధికారంలో ఉన్నామని, ఆ బాధ్యతను గుర్తెరిగి ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.

**ప్రతిపక్షాల మాయమాటలను తిప్పికొట్టాలి..** పదేళ్లపాటు రాష్ట్రాన్ని ఏలిన వారు అధికారం కోల్పోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని మంత్రి విమర్శించారు. అధికారం పోయిందన్న కసితో నిప్పు తొక్కిన కోతుల్లా ఎగురుతున్నారని, వారి మాయ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు. మనం చేసిన అభివృద్ధిని, అందిస్తున్న సంక్షేమాన్ని గడప గడపకూ వివరించగలిగితే కాంగ్రెస్ విజయ పరంపరను ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు.

**వేడుకగా ప్రమాణ స్వీకారం..** పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా, నగర కాంగ్రెస్ నూతన కార్యవర్గ సభ్యులు ఉత్సాహంగా బాధ్యతలు చేపట్టారు. డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామదాస్ నాయక్, మట్టా రాగమయి దయానంద్, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వామపక్ష తీవ్రవాదాన్ని మూలాలతో నిర్మూలించాం



**గుజరాత్ వెలుతురు ఏప్రిల్ 14:** వామపక్ష తీవ్రవాదాన్ని మూలాలతో సహా నిర్మూలించాలనే లక్ష్యాన్ని కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దీంతోపాటు జమ్మూ, కాశ్మీర్‌లో ఉగ్రవాద వ్యవస్థను గణనీయంగా బలహీనపరిచామన్నారు. సమగ్ర పాలన, అంతర్-ఏజెన్సీ సమన్వయం, లక్ష్యాధారిత అంతర్గత భద్రతా నిర్వహణ దిశగా జరిగిన విస్తృత మార్పుద్వారా ఈ ఫలితాలు వచ్చాయన్నారు. గుజరాత్ లోని గాంధీనగర్ రాష్ట్రీయ రక్షా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఐదవ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్, ముఖ్యమంత్రి భూపేంద్రభాయి రజనీకాంత్ పటేల్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తోపాటు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఏమన్నారంటే...

గుజరాత్ ఈ పవిత్ర భూమిపై నేడు రావడం నాకు అపారమైన ఆనందాన్ని కలిగిస్తోంది. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభభాయ్ పటేల్, దయానంద సరస్వతి, ప్రధాన మంత్రి మోదీ వంటి మహానుభావులు పుట్టిన గుజరాత్ కు రావడం చాలా సంతోషంగా ఉంది.

రాష్ట్రీయ రక్షా విశ్వవిద్యాలయం ఐదవ కన్వకేషన్ వేడుక సందర్భంగా డిగ్రీ పట్టా పొందిన విద్యార్థులకు అభినందనలు. రాష్ట్రీయ రక్షా విశ్వవిద్యాలయం ఉన్నత విద్యా సంస్థ మాత్రమే కాదు, జాతీయ ప్రాధాన్యత కలిగిన సంస్థ కూడా. ఇది జాతీయ భద్రత, పోలీస్ వ్యవస్థ, వ్యూహం, చట్టం, సాంకేతికత, వృత్తి నైపుణ్యాల అభివృద్ధి వంటి రంగాల్లో భారతదేశ దీర్ఘకాల అవసరాలను తీర్చడానికి స్థాపించబడింది.

భారత సాయుధ దళాలు, కేంద్ర సాయుధ పోలీసు దళాలు, కేంద్ర మరియు రాష్ట్ర పోలీసు సంస్థలు, గూఢచారి దర్యాప్తు సంస్థలు కలిసి భారత విస్తృత భద్రతా వ్యవస్థను నిర్మిస్తున్న ప్రతి ఒక్కరి సేవలను నేను అభినందిస్తున్నా. వీరిలో ప్రతి ఒక్కరికీ ప్రత్యేక పాత్ర ఉన్నప్పటికీ, అందరూ ఒకే జాతీయ లక్ష్యం కోసం అనుసంధానమై ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలలో, భారత ప్రభుత్వం అంతర్గత భద్రతా వ్యవస్థలో కీలకమైన మార్పులు చేసింది. గృహ మంత్రిత్వ శాఖ ఉగ్రవాద వ్యతిరేక చర్యలు, సైబర్ భద్రత, మత్తు పదార్థాల నియంత్రణ, నూతన న్యాయ చట్టాల అమలు మరియు సమన్వయ భద్రత-అభివృద్ధి వ్యూహం ద్వారా వామపక్ష ఉగ్రవాదాన్ని దాదాపు పూర్తిగా నిర్మూలించడంలో పురోగతి సాధించింది. భారత ప్రభుత్వం 31 మార్చి 2026 నాటికి వామపక్ష ఉగ్రవాదాన్ని మూలాలతో సహా నిర్మూలించాలనే సంకల్పాన్ని ప్రకటిండమే కాకుండా విజయవంతంగా లక్ష్యానక్ని చేరుకుంది. జమ్మూ, కాశ్మీర్‌లో ఉగ్రవాద వ్యవస్థను గణనీయంగా బలహీనపరిచింది. సమగ్ర పాలన, అంతర్-ఏజెన్సీ సమన్వయం, లక్ష్యాధారిత అంతర్గత భద్రతా నిర్వహణ దిశగా జరిగిన విస్తృత మార్పుద్వారా ఈ ఫలితాలు వచ్చాయి.

"ఈరోజు రక్షణ రంగంలో అనేక సవాళ్లు ఉన్నాయి. ఇప్పుడు కేవలం శారీరక సామర్థ్యం మాత్రమే సరిపోదు." అని "టెక్నాలజీని అర్థం చేసుకునే, మానవ మనస్తత్వాన్ని గ్రహించే, యువతతో సంభాషించే విధానాలను తెలిసి సమగ్ర శిక్షణ పొందిన మనుషుల అవసరం ఉందని ప్రధాని మోదీ ఈ విశ్వవిద్యాలయాన్ని దేశానికి అంకితం చేస్తూ స్పష్టంగా చేసిన వ్యాఖ్యలు మీ అందరికీ అనుసరణీయం. అట్లాగే "ఈ రంగంలో ప్రాథమిక మార్పు రావాలంటే ప్రొఫెషనలిజం ఉండాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 2022 కన్వకేషన్ వేడుకలో భద్రత గురించి చేసిన వ్యాఖ్యలను దృష్టిలో ఉంచుకుని మిమ్మల్ని ఒక నిపుణుడిగా మాత్రమే కాకుండా నిజమైన కర్మయోగిగా తీర్చిదిద్దుతోంది. భద్రత మరియు స్వేచ్ఛ ఒకదానిని మరొకటి బలపరచేలా ఉండడాలే తప్ప బలహీనపరచకూడదు. అట్లాగే సాంకేతికత న్యాయానికి సేవ చేయాలి. జాతీయ సేవకు ధైర్యం, వ్యక్తిత్వం రెండూ అవసరం. జాతీయ రక్షా విశ్వవిద్యాలయం పై అంశాలతో విద్యార్థులను సిద్ధం చేసింది. జాతీయ రక్షా విశ్వవిద్యాలయం కులపతి, అధ్యాపకులు, అధికారులు, సిబ్బందికి భారత అంతర్గత భద్రతా ప్రాధాన్యాలకు అనుగుణంగా ఈ సంస్థను నిర్మించినందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. పట్టభద్ర విద్యార్థులకు, వారి కుటుంబాలకు మరొకసారి శుభాకాంక్షలు తెలుపుతున్నాను. మీరు ఆత్మవిశ్వాసం, సామర్థ్యం, భారతదేశం పట్ల గాఢమైన కర్తవ్యనిబద్ధతతో ముందుకు సాగాలని ఆశిస్తున్నాను.

# దేశ ప్రజలను మోసం చేస్తున్నారంటూ ప్రధాని నరేంద్ర మోడీ పై ఆరోపణలు

## పి.ప్రసన్నకుమార్ శర్మ రాష్ట్ర కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:** ఇప్పటి నుండి 30 నెలల క్రితం, అంటే 2023 సెప్టెంబర్‌లో మోదీ ప్రభుత్వం 'నారి శక్తి వందన్ అధినియమ్' అనే చట్టాన్ని తీసుకొచ్చింది. ఇందులో మహిళా రిజర్వేషన్ గురించి ప్రస్తావించారు.

కానీ అప్పటి పరిస్థితి చూస్తే, ప్రభుత్వ ఉద్దేశ్యం స్పష్టంగా కనిపించలేదు.

ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసింది మరియు అందులో ఒక షరతు పెట్టింది-ముందుగా జనగణన (Census) జరగాలి, తరువాత నియోజకవర్గాల పునర్విభజన (Delimitation) జరగాలి, ఆ తరువాతే మహిళా రిజర్వేషన్ అమలు అవుతుంది.ఆ సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మరియు సీపీపీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, మహిళా రిజర్వేషన్‌ను ఎలాంటి షరతులు లేకుండా 2024లోనే అమలు చేయాలని, అప్పుడు మహిళలు ఎన్నికై సభలోకి రావచ్చని అన్నారు.

కానీ 30 నెలల తర్వాత, నరేంద్ర మోదీకి ఏమైందో తెలియదు-ఇప్పుడు ఆయనే తన ఇష్టప్రకారం తానే తీసుకొచ్చిన చట్టాన్ని మార్చబోతున్నారు.

సోమవారం రోజున 'ది హిందూ' పత్రికలో సీపీపీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, మోదీ ప్రభుత్వ జుమ్లాల అసలు నిజాన్ని బయటపెట్టారు.

**సీపీపీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ స్పష్టంగా చెప్పారు**

- మహిళా రిజర్వేషన్ అసలు సమస్య కాదు, అది ఇప్పటికే సభలో ఆమోదం పొందింది
- కుల జనగణన మరియు డిలిమిటేషన్ షరతులు లేకుండా మహిళా రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ స్వయంగా చెప్పింది
- అసలు సమస్య 'మహిళా రిజర్వేషన్' కాదు-'డిలిమిటేషన్' మోదీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ వెనుక దాగి ఒక కుట్ర చేస్తోంది

రాహుల్ గాంధీ ఒక సంవత్సరం క్రితం దేశంలో కుల ఆధారిత జనగణన తప్పకుండా జరగాలని బాధ్యత తీసుకున్నారు. కానీ ఇదే మోదీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో హలఫ్నామా ఇచ్చి కుల జనగణన అవసరం లేదని చెప్పింది. ఇంతకుముందు నరేంద్ర మోదీ కూడా "అర్బన్ నక్సల్ ఆలోచన కలవారు కుల జనగణన కోరుతున్నారు" అని అన్నారు. చివరికి మోదీ ప్రభుత్వం కుల జనగణన చేయడానికి అంగీకరించింది. సోనియా గాంధీ తమ వ్యాసంలో కూడా ఇదే విషయాన్ని చెప్పారు మోదీ ప్రభుత్వం నిరంతరం కుల జనగణన నుంచి తప్పించుకుంటోందని. 2011లో చివరిసారి జనగణన జరిగింది. తర్వాత 2021లో జరగాల్సిన జనగణన ఇంకా జరగలేదు. అంటే దేశ జనగణన ఇప్పటికే 5 సంవత్సరాలు ఆలస్యమైంది. ఇప్పుడు డిజిటల్ జనగణన జరుగుతుందని చెబుతున్నారు, దాని గణాంకాలు 2027 వరకు వచ్చే అవకాశం ఉంది.

**ప్రశ్న ఏమిటంటే - జనగణన గణాంకాలు లేకుండా డిలిమిటేషన్ ఎలా చేస్తున్నారు?**

ఏ రాష్ట్రాల్లో SIR జరుగుతుందో అక్కడ లక్షల, కోట్ల మంది పేర్లు తొలగించబడ్డాయి. అంటే ప్రభుత్వం వేర్వేరు ప్రాంతాల్లో జనాభా మార్పులు జరుగుతున్నాయని ఒప్పుకుంటోంది.

- ఇలాంటి పరిస్థితిలో డిలిమిటేషన్ ఏ ఆధారంపై చేస్తారు?
- SC/ST స్థానాలను ఎలా నిర్ణయిస్తారు?

బిహార్ మరియు తెలంగాణలో జరిగిన కుల సర్వేలు దేశంలో వెనుకబడిన వర్గాల జనాభా ఎంత ఉందో చూపిస్తున్నాయి. ఈ ఆధారంపైనే కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది అని చెబుతున్నారు.కానీ ఎన్ డి ఏ ప్రభుత్వం మాత్రం తన సొంత ప్రయోజనాల కోసం మాత్రమే కాకుండా కాంగ్రెస్ పార్టీ కి మరియు దక్షిణ భారత ప్రజలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. అలాగే బిజెపి పార్టీ ఎప్పుడూ ప్రజల కోసం కాకుండా తమ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తుందని,వారి ముల సిద్ధాంతాన్ని మరిచి తమ పార్టీకి అనుకూలంగా ఉన్న అదికారులను అన్ని సంస్థలలో చేర్చుకుని వారిని వినియోగించుకుని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తుందని ఆయన అన్నారు.నిజానికి బిజెపి చిన్న రాష్ట్రాలకు అనుకూలంగా ఉండే రోజలు మరిచి పోవడం వలన దేశంలో రాజకీయ పరిస్థితులు మరింత దిగజారాయి అని ఆయన అభిప్రాయపడ్డారు. దక్షిణాదిన ఉన్న రాజకీయ పార్టీలు తమ రాజకీయ ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని, దక్షిణ భారతదేశం ప్రజలను మోసం చేస్తోందని కేంద్రంపై నిప్పులు చెరిగారు. కేంద్రం తన నిర్ణయాన్ని మార్చుకుని దేశ ప్రజలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు. కేంద్రం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిలిమెటెషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు మరియు జెమిలి ఎన్నికల పై దృష్టి సారించాలని దక్షిణ భారత ప్రజలకు అన్యాయం జరగకుండా చూడాలని ప్రధాని ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ శర్మ డిమాండ్ చేశారు.

## సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు





**సైబరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14 :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమీషనర్ డాక్టర్ ఎం. రమేష్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ మరియు ఇతర ఉన్నతాధికారులు మరియు పోలీసు సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి అంబేద్కర్ చేసిన అసమాన సేవలను మరియు రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పోషించిన కీలక పాత్రను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఏఆర్ హెడ్ క్వార్టర్ డీసీపీ సంజీవ్, సీఏఆర్ హెడ్ క్వార్టర్ ఏడీసీపీ షమీర్, సి ఎస్ డబ్ల్యు ఏడీసీపీ హనుమంతు రావు, ఆర్ఐ లు రామారావు, వీరలింగం, అనిల్, నాగరాజు రెడ్డి, నాగరాజు, వీరారెడ్డి, బి.డి టీమ్ సభ్యులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, సి.ఎ.ఆర్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది మరియు కమీషనరేట్ కార్యాలయ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పేదవాడి చేతిలో బ్రహ్మాస్త్రం

## - మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

- ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో 70 లక్షల రూపాయల వ్యయంతో తిప్పర్తి జంక్షన్ లో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ల కాంస్య విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి
- పెద్ద సంఖ్యలో హాజరైన డా.బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ అభిమానులు, ప్రజలు



**నల్లగొండ, తిప్పర్తి వెలుతురు ఏప్రిల్ 14:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పేదవాడి చేతిలో బ్రహ్మాస్త్రం అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో 70 లక్షల రూపాయల వ్యయంతో తిప్పర్తి జంక్షన్ లో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ల కాంస్య విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. అంతేకాక 10 కోట్ల 75 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరించిన తిప్పర్తి జంక్షన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళల ఓటు హక్కు , అందరి చదువు కోసం ఎంతో కృషి చేశారని, అభివృద్ధి చెందేందుకు చదువే ముఖ్యమని అన్నారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని అందరూ చదువుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, విద్యాభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, నల్గొండ నియోజకవర్గానికి సంబంధించి నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ కాలనీలో నిర్మిస్తున్న యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఈ డిసెంబర్ చివరినాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే నియోజకవర్గానికి ఒకటి చొప్పున పబ్లిక్ స్కూల్ కూడా ఏర్పాటు చేయనున్నామని, గ్రామాలకు బస్సులు ఏర్పాటు చేసి వారి ఇంటి వద్ద నుండి విద్యార్థులను తీసుకువెళ్లి తీసుకువచ్చేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ముందుగా నియోజకవర్గానికి ఒక పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తామని, ఇకపై ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడియం రెండు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. తిప్పర్తి మండలంలో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగిందని, లబ్ధిదారులకు 135 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వగా, మరో 100 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, మొత్తం మొత్తం 235 ఇండ్లు నెల రోజుల్లో లబ్ధిదారులకు ఇవ్వనున్నామని తెలిపారు. అలాగే కోటి రూపాయల వ్యయంతో తిప్పర్తి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించడం జరుగుతున్నదని, ఇటీవలే 5 మహిళా సంఘాలకు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంజూరు చేయడం జరిగిందని, రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రోడ్లు, సంక్షేమ కార్యక్రమాలు అమలతో పాటు, ప్రత్యేకించి పిల్లల చదువు కోసం తన వంతు సహకరిస్తానని, అభివృద్ధితోపాటు ,విద్య అత్యంత అవసరం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తే తిప్పర్తి మండల కేంద్రానికి మరో 100 ఇండ్లు మంజూరు చేస్తానని, తిప్పర్తి మండల కేంద్రంలో డ్రైనేజీ కోసం 10 కోట్ల రూపాయల విడతలవారీగా ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. ఏఎమ్మార్పీ కాలువలకు 450 కోట్ల రూపాయలతో లైనింగ్ చేపట్టడం జరుగుతుందని, అది పూర్తయితే మండలంలోని చివరి భూములకు కూడా సాగునీరు అందుతుందని అన్నారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ మహిళలకు ఓటు హక్కు కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి చేశారని అన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో కేంద్రంలో మహిళ బిల్లు కోసం ప్రయత్నం చేయడం జరిగిందని, యూపీఏ ప్రభుత్వ హయాంలోనే మహిళ బిల్లు కావాలని కోరడం జరిగిందని ,మహిళా బిల్లు కు తమ ప్రభుత్వ పూర్తి మద్దతు ఉంటుందని, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అవసరమని, అయితే దీని ద్వారా 50% సీట్లు పెరుగుతాయని, ఈ విషయంలో దక్షిణ భారత దేశానికి అన్యాయం జరిగిందని, మహిళా బిల్లు విషయమై రాష్ట్ర క్యాబినెట్లో ఇదివరకే చర్చించడం జరిగిందని, అవసరమైతే మరోసారి చర్చిస్తామని, దక్షిణ భారతదేశం ద్వారానే సగం జిడిపి దేశానికి అందుతున్నదని అలాంటిది దక్షిణ భారతదేశానికి అన్యాయం జరగకూడదని అన్నారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయానికి ప్రతీక అని, అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని, విద్య ,స్త్రీ పురుష సమానత్వానికి కృషి చేశారని అన్నారు.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ముందుకు తీసుకు వెళుతున్నామని చెప్పారు .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే పేద విద్యార్థులకు చదువు, రిజర్వేషన్లు వచ్చాయని, సమానత్వం వైపు అందరు అడుగు వేయాలని కోరారు. తిప్పర్తి జంక్షన్ సుందరీకరణ, సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఇదివరకు తిప్పర్తిలో నిర్వహించిన సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగిందని, అలాగే మండల కేంద్రానికి 5 మహిళా సంఘాలకు ఐకెపి కేంద్రాలను కేటాయించామని, రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు . నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకిరి రమేష్, సర్పంచు రజిత ,వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, తదితరులు మాట్లాడారు.

రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ గణేష్ ,డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, పాశం రామ్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నేడే కుతుబ్ షాహీ టూంబ్స్, కటోరా హౌస్‌ను సందర్శించనున్న మంత్రి జూపల్లి

**హైదరాబాద్, వెలుతురు ఏప్రిల్ 14:** పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఉదయం నగరంలోని చారిత్రక కట్టడాలను సందర్శించనున్నారు. ఇబ్రాహీంబాగ్ పరిధిలోని కుతుబ్ షాహీ టూంబ్స్ (సెవెన్ టూంబ్స్)తో పాటు కటోరా హౌస్‌ను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. ఉదయం 8:30 గంటలకు పర్యటన ప్రారంభం కానుంది. ప్రధానంగా పర్యాటకులకు అందుతున్న వసతులు, మౌలిక సదుపాయాల కల్పనపై మంత్రి దృష్టి సారించనున్నారు. చారిత్రక కట్టడాల పరిరక్షణలో భాగంగా ప్రస్తుతం కొనసాగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకోనున్నారు. పర్యాటక రంగాన్ని బలోపేతం చేసే దిశగా చేపట్టాల్సిన తదుపరి చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు.

## బాబాసాహెబ్ ఆశయ సాధనే లక్ష్యం కావాలి : మంత్రి పొంగులేటి



**కల్లూరు వెలుతురు ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కల్లూరు మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే నేడు అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సంపాదకీయం.. రేపటి గమ్యం.. నేటి నిర్ణయం

**మనిషి మేధస్సును వేల ఏళ్లుగా వేధిస్తున్న అత్యంత నిగూఢమైన ప్రశ్న ఒకటి ఉంది. అది నా రేపటి రోజు నాకే చెందుతుందా, లేదా అది ఎవరో ముందే లిఖించిన స్క్రిప్టా? ఈ ప్రశ్న కేవలం వేదాంతులకు లేదా తత్వవేత్తలకు పరిమితమైన గడ్డు సమస్య కాదు. ప్రతి ఉదయం నిద్రలేచి, గడియారం వైపు చూస్తూ, ఈరోజు ఏం చేయాలి అని ఆలోచించే సగటు మనిషి అస్తిత్వానికి సంబంధించిన ప్రాథమిక ప్రశ్న. మనం తీసుకునే నిర్ణయాలు మనవేనా? లేక మనల్ని నడిపిస్తున్న అదృశ్య శక్తి ఏదైనా ఉందా? ఈ మీమాంస చుట్టూనే మానవ నాగరికత ప్రయాణం సాగుతోంది.**



ఈ అంతర్మథనంలో రెండు ప్రధానమైన భావజాలాలు నిరంతరం ఢీకొంటుంటాయి. ఒక పక్క విధి నిర్ణయవాదం (Determinism). దీని ప్రకారం, ఈ విశ్వంలో ఏదీ యాదృచ్ఛికంగా జరగదు. పుట్టుక నుండి గిట్టుక వరకు, మనం కలిసే వ్యక్తుల నుండి మనం పొందే విజయాల వరకు అన్నీ ముందే నిర్ణయించబడ్డాయి. మనం కేవలం కాలం అనే నాటక రంగంపై అభినయించే పాత్రధారులం మాత్రమే. నుదుట రాసిన రాత తప్పదు అనే నానుడి ఈ వాదానికి నిలువుటద్దం. మరోపక్క, స్వేచ్ఛా సంకల్పవాదం (Free Will) నిలుస్తుంది. ఇది మానవ శక్తిని ఉద్ఘాటిస్తుంది. నీ తలరాతను నీవే రాసుకోగలవు అని ఇది చెబుతుంది. మన నిర్ణయాలే మన జీవిత గమనాన్ని మారుస్తాయని, మన భవిష్యత్తు మన మేధస్సు మరియు శ్రమపై ఆధారపడి ఉంటుందని ఈ వాదం బలంగా నమ్ముతుంది. ఆధునిక ప్రపంచం, ముఖ్యంగా పాశ్చాత్య జీవనశైలి ఈ స్వేచ్ఛా సంకల్పంపైనే నిర్మించబడింది. ప్రతి నిర్ణయమూ ఒక విత్తనం. నేడు నువ్వు నేలలో పాతిన బీజమే, రేపు నీ జీవితమనే వృక్షమవుతుంది.ఈ ప్రాచీన తెలుగు సుభాషితం మనకు ఒక స్పష్టతనిస్తుంది. ఫలితం ఎలా ఉన్నా, విత్తనం నాటే అధికారం మాత్రం మనదేనని ఇది గుర్తుచేస్తుంది.

భారతీయ ఆధ్యాత్మిక చింతన ఈ విషయంలో చాలా లోతైన, సమతుల్యమైన వివరణ ఇచ్చింది. భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన "కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన" అనే శ్లోకం ప్రపంచంలోనే అత్యున్నతమైన మేనేజ్‌మెంట్ పాఠం. ఇక్కడ కర్మ అంటే మనం చేసే పని లేదా తీసుకునే నిర్ణయం. ఫలితంపై మనకు నియంత్రణ లేకపోవచ్చు, కానీ కార్యం చేసే స్వేచ్ఛ మనకుంది.న్యాయ మరియు వైశేషిక దర్శనాలు కూడా ఇదే విషయాన్ని నొక్కి చెబుతాయి. ప్రతి చర్యకు ఒక తగిన పరిణామం ఉంటుందని అవి నిరూపిస్తాయి. ఇక్కడ గమనించాల్సిన సూక్ష్మం ఏమిటంటే నిర్ణయం తీసుకునే దశలో మనకు సంపూర్ణ స్వేచ్ఛ ఉంది. కానీ ఆ నిర్ణయం తీసుకున్న మరుక్షణం నుండే దాని ఫలితం ప్రకృతి లేదా విధి పరిధిలోకి వెళ్ళిపోతుంది. అంటే, మనం గాలిలోకి రాయిని విసిరే వరకు మనకు స్వేచ్ఛ ఉంటుంది, కానీ రాయి చేయి దాటాక అది గురుత్వాకర్షణకు లోబడి పనిచేస్తుంది.కేవలం పురాణాలే కాదు, ఆధునిక నాడీశాస్త్రం (Neuroscience) కూడా ఈ చిక్కుముడిని విప్పడానికి ప్రయత్నిస్తోంది. నోబెల్ గ్రహీత డేనియల్ కాహ్నెమాన్ తన పరిశోధనల ద్వారా మానవ మెదడు పనిచేసే తీరును అద్భుతంగా వివరించారు. మన మెదడులో రెండు వ్యవస్థలు ఉంటాయిసిస్టమ్ 1 ఇది చాలా వేగంగా, భావోద్వేగాల ఆధారంగా, గత అనుభవాల ప్రేరణతో తక్షణమే స్పందిస్తుంది.సిస్టమ్ 2 ఇది నిదానంగా, తర్కంతో, విశ్లేషణాత్మకంగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటుంది.

చాలా సార్లు మన మెదడు మనకు తెలియకుండానే గత అలవాట్ల ప్రకారం నిర్ణయాలు తీసేసుకుంటుంది. దీన్ని చూసి మన నిర్ణయాలు ముందే నిర్ణీతమైనవి అనిపించవచ్చు. కానీ, మనలో ఉన్న చేతనా వ్యవస్థ (Consciousness) ఆ అలవాట్లను పక్కన పెట్టి కొత్త నిర్ణయాలను తీసుకోగలదు. అంటే మన నిర్ణయాలు పూర్తిగా స్వతంత్రమైనవీ కావు, అలాగని పూర్తిగా బానిసత్వంలోనూ లేవు. అవి మన జీవశాస్త్రం, అనుభవం మరియు ప్రస్తుత ఆలోచనల యొక్క సంక్లిష్ట సమ్మేళనం.

తెలుగు వారి జీవనశైలిని పరిశీలిస్తే, మనం ఈ రెండు వాదాలను చాలా అందంగా సమన్వయం చేసుకుంటాం. ఒక సామాన్య రైతును చూడండి వర్షం పడటం తన చేతుల్లో లేదని దైవానికే వదిలేస్తాడు (విధి), కానీ పొలాన్ని దున్నడం, విత్తనాలు చల్లడం వంటి పనులను మాత్రం ప్రాణం పెట్టి చేస్తాడు (నిర్ణయం). మనం జబ్బుపడినప్పుడు ఆయుష్షు ఉంటే బతుకుతాడు అని అంటూనే, ఖరీదైన వైద్యం కోసం ప్రయత్నిస్తాం. పిల్లల విషయంలో వారి రాత ఎలా ఉంటే అలా జరుగుతుంది అని అంటూనే, వారిని ఉత్తమమైన పాఠశాలల్లో చేర్పించి కష్టపడి చదివిస్తాం. ఇది మూఢనమ్మకం కాదు, ఇది అద్భుతమైన వ్యావహారిక జ్ఞానం. ఫలితాన్ని దైవానికి వదిలేసి, కర్తవ్యాన్ని స్వీకరించడం అనేది మానసిక ఒత్తిడిని తగ్గించే ఒక అద్భుతమైన జీవన సూత్రం.చరిత్ర పుటలను తిరగేస్తే, అసాధ్యాలను సుసాధ్యం చేసిన ఘట్టాలన్నీ బలమైన నిర్ణయాల నుండే పుట్టాయి. మహాత్మా గాంధీ దక్షిణ ఆఫ్రికాలో రైలు నుండి బయటకు నెట్టివేయబడినప్పుడు, అది ఆయన విధి అని సరిపెట్టుకుని ఉండవచ్చు. కానీ, ఈ వ్యవస్థను మారుస్తాను అని ఆయన తీసుకున్న ఆ ఒక్క నిర్ణయం ఒక సామ్రాజ్యాన్ని గడగడలాడించింది.అలాగే, తెలుగు నేలపై కరువు కాటకాలు వచ్చినప్పుడు కుంగిపోకుండా, ఆనకట్టలు కట్టి భూములను సస్యశ్యామలం చేయాలన్న సర్ ఆర్థర్ కాటన్ నిర్ణయం గోదావరి తీరాన్ని అన్నపూర్ణగా మార్చింది. ఒక విద్యార్థి పేదరికంలో ఉండి కూడా నేను చదివి తీరుతాను, మా కుటుంబాన్ని మారుస్తాను అని తీసుకునే సంకల్పం విధి రాతను సైతం తిరగరాస్తుంది. అందుకే నిర్ణయాలకు ఉన్న శక్తి అనంతం. అయితే, అందరికీ ఒకే రకమైన స్వేచ్ఛ ఉంటుందా? అనే ప్రశ్న రావడం సహజం. ఒక సంపన్న కుటుంబంలో పుట్టిన వ్యక్తికి ఉండే అవకాశాలు, మురికివాడలో పుట్టిన వ్యక్తికి ఉండవు. పరిస్థితులు మనిషి నిర్ణయాలను పరిమితం చేస్తాయి అన్నది చేదు నిజం. కానీ ఇక్కడే మానవ గర్వం (Human Dignity) కనిపిస్తుంది. ప్రఖ్యాత మనస్తత్వవేత్త విక్టర్ ఫ్రాంక్లీ, నాజీల కాన్సెంట్రేషన్ క్యాంపులో నరకం చూసిన తర్వాత ఇలా రాశారు.ఒక వ్యక్తి నుండి సర్వస్వాన్ని లాగేసుకోవచ్చు, కానీ ఒక్కటి తప్ప ఏదైనా ఒక పరిస్థితిలో తను ఎలా స్పందించాలి అని నిర్ణయించుకునే స్వేచ్ఛ. పరిస్థితులు మన జీవితపు సరిహద్దులను నిర్ణయించవచ్చు, కానీ ఆ సరిహద్దుల లోపల మనం ఎలా ప్రయాణించాలి అన్నది మన చేతుల్లోనే ఉంటుంది. మన చుట్టూ ఉన్న చీకటిని తిట్టడం విధి అనుకుంటే, ఒక చిన్న దీపం వెలిగించాలని నిర్ణయించుకోవడం పౌరుషం అవుతుంది.తెలుగు సాహిత్యం మనకు ఎప్పుడూ కార్యాచరణ వైపుకే మార్గదర్శనం చేసింది. గురజాడ అప్పారావు దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్నప్పుడు, ఆ మనుషుల ప్రగతి వారి నిర్ణయాల మీదనే ఆధారపడి ఉంటుందని అర్థం. అభ్యుదయ కవి శ్రీ శ్రీ "కదలండి, కదలండి" అని పిలుపునిచ్చింది నిర్ణయాత్మకమైన చర్య కోసమే. భవిష్యత్తు అనేది ఆకాశం నుండి ఊడిపడేది కాదు, అది మనం ఈ రోజు వేసే అడుగుల ద్వారా నిర్మితమయ్యేది.నేటి కాలంలో మన నిర్ణయాధికారంపై సరికొత్త దాడులు జరుగుతున్నాయి. సోషల్ మీడియా అల్గారిథమ్స్ మనం ఏం చూడాలో, ఏం కొనాలో, ఏ పార్టీకి ఓటు వేయాలో కూడా ప్రభావితం చేస్తున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) మన ఆలోచనలను ఊహిస్తోంది. ఇలాంటి వాతావరణంలో మనకు ఉన్న స్వేచ్ఛా సంకల్పం మరుగున పడిపోయే ప్రమాదం ఉంది.అందుకే నేటి తరానికి విమర్శనాత్మక ఆలోచన (Critical Thinking) చాలా అవసరం. ఇతరులు చెప్పింది వినడం కాదు, తన సొంత విలువల ఆధారంగా నిర్ణయం తీసుకోగలగడం గొప్ప నైపుణ్యం. గొర్రెల మందలా వెనక వెళ్లడం విధి అయితే, తనకంటూ ఒక కొత్త బాటను వేసుకోవడం గొప్ప నిర్ణయం అవుతుంది.చివరగా, భవిష్యత్తు అనేది పూర్తిగా మన నిర్ణయాల మీద ఆధారపడదు, అలాగని విధి మీద కూడా వదిలేయలేము. జీవితం అనేది ఒక క్రికెట్ మ్యాచ్ లాంటిది. వచ్చే బంతి ఎలాంటిది అనేది మనం నిర్ణయించలేం (అది విధి), కానీ ఆ బంతిని ఎలా ఆడాలో నిర్ణయించే స్వేచ్ఛ మనకుంది (అది నిర్ణయం). విధి మనకు కేవలం ఒక కాన్వాస్ మాత్రమే ఇస్తుంది. దానిపై రంగులు అద్ది ఒక అద్భుతమైన చిత్రాన్ని గీయాలా, లేక దాన్ని ఖాళీగా వదిలేయాలా అన్నది మన నిర్ణయమే. విధి వర్షాన్ని కురిపిస్తే, ఆ వానలో తడిసి ఆనందించాలా, లేక గొడుగు పట్టుకుని గమ్యం వైపు నడవాలా అనేది మన ఇష్టం.భవిష్యత్తు అనేది ఎక్కడో దాగి ఉన్న గూఢచారి కాదు, అది మన ప్రతి చర్యలోనూ ప్రాణం పోసుకుంటున్న శిల్పం. కాబట్టి, రేపటి గురించి భయపడకుండా, నేటి ప్రతి నిర్ణయాన్ని ఎంతో స్పృహతో, బాధ్యతతో తీసుకుందాం. ఎందుకంటే, ఆ కుంచె మన చేతుల్లోనే ఉంది. ఆ కుంచెతో మన జీవితాన్ని ఒక కళాఖండంగా మార్చుకుందాం.

డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169



---

# మహిళా సాధికారతకు 33% రిజర్వేషన్

## - మాటలకే పరిమితమైన కాంగ్రెస్, కార్యరూపం దాల్చించిన బీజేపీ



భారత దేశంలో మహిళల సాధికారత గురించి దశాబ్దాలుగా చర్చలు జరుగుతున్నాయి. సమాజంలో మహిళలకు సమాన హక్కులు, రాజకీయాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే ఆశయంతో 33% మహిళా రిజర్వేషన్ అంశం ఎన్నో సంవత్సరాలుగా ముందుకు వస్తూనే ఉంది. అయితే, ఈ విషయంలో ఎవరు నిజంగా కట్టుబడి పనిచేశారు? ఎవరు కేవలం మాటలకే పరిమితమయ్యారు? అనే ప్రశ్నకు సమాధానం కోసం చరిత్రను పరిశీలించాల్సిందే.

కాంగ్రెస్ పార్టీ దశాబ్దాల పాటు దేశాన్ని పాలించింది. మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి ఎన్నోసార్లు ప్రస్తావించినా, దాన్ని అమలు చేయడంలో విఫలమైంది. 1996లో మొదటిసారి మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టినా, అది ఎన్నో సార్లు వాయిదా పడింది. రాజకీయ సంకల్పం లేకపోవడం, అంతర్గత విభేదాలు, ఓటు బ్యాంక్ రాజకీయాలు ఈ బిల్లును అమలు చేయకుండా అడ్డుకున్నాయి. ఇది మహిళల సాధికారతపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న అసలైన దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది. వారు మహిళల పేరుతో ప్రచారం చేసుకున్నప్పటికీ, వాస్తవానికి చర్యల్లో వెనుకబడ్డారు.

**బీజేపీ ప్రభుత్వ చరిత్రాత్మక నిర్ణయం**

మరోవైపు, బీజేపీ ప్రభుత్వం మహిళా సాధికారతను కేవలం మాటల్లో కాకుండా కార్యరూపంలో చూపించింది. ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో 33% మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపజేయడం చరిత్రాత్మక ఘట్టం. ఇది కేవలం ఒక చట్టం కాదు- దేశంలోని కోట్లాది మహిళలకు రాజకీయంగా ఎదగడానికి ఒక గొప్ప అవకాశంగా నిలిచింది. ఈ నిర్ణయం ద్వారా బీజేపీ ప్రభుత్వం మహిళల పట్ల తన కట్టుబాటును స్పష్టంగా చూపించింది. గ్రామ పంచాయతీల నుండి పార్లమెంట్ వరకు మహిళల ప్రాతినిధ్యం పెంచడానికి బీజేపీ తీసుకున్న చర్యలు ప్రశంసనీయమైనవి.

**"వాగ్దానాలు చేసి మర్చిపోయింది కాంగ్రెస్... అమలు చేసి చూపించింది బీజేపీ."**

గతంలో కాంగ్రెస్ పాలనలో మహిళలకు ఇచ్చిన హామీలు ఎక్కువగా కాగితాలపైనే నిలిచిపోయాయి. కానీ బీజేపీ పాలనలో ఆ హామీలు నిజంగా అమలు అవుతున్నాయి. "బేటీ బచావో, బేటీ పడావో" వంటి పథకాలు, మహిళల భద్రతకు తీసుకున్న చర్యలు, స్వయం సహాయక సంఘాలకు ఇచ్చిన ప్రోత్సాహం-ఇవి మహిళల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకువచ్చాయి. మహిళా రిజర్వేషన్ వంటి కీలక అంశాల్లో కాంగ్రెస్ పార్టీ వైఖరి మాటలకే పరిమితమైందని చరిత్ర చెబుతోంది. అయితే, బీజేపీ ప్రభుత్వం మాత్రం దీన్ని కార్యరూపంలోకి తీసుకువచ్చి మహిళల సాధికారతకు నిజమైన అర్థం ఇచ్చింది. మహిళలకు న్యాయం చేయడం గురించి చాలామంది మాట్లాడారు, కానీ ఆ న్యాయాన్ని చట్టంగా మలిచిన నాయకుడు నరేంద్ర మోడీ మాత్రమే. ఆయన నాయకత్వం మహిళల భవిష్యత్తుకు కొత్త దిశ, కొత్త దృఢ సంకల్పం.



– డాక్టర్. కాసం వెంకటేశ్వర్లు యాదవ్

---

# దేశాన్ని బయోఫార్మా..

## అధిక మూల్య ఉత్పత్తుల కూడలిగా మార్చే లక్ష్యంతో విస్తరణ నుంచి ఆవిష్కరణల వైపు మళ్లిన భారత ఔషధ రంగ వ్యూహం

-జగత్ ప్రకాష్ నడ్డా

ప్రపంచ ఔషధ రంగం రాబడిలో "బయోలాజిక్స్, బయోసిమిలర్స్, స్పెషాలిటీ డ్రగ్స్" వాటా నేడు 40 శాతానికి పైగా ఉంటోంది. ఈ నేపథ్యంలో జనరిక్ ఔషధాల రీత్యా 'ప్రపంచ ఔషధశాల'గా చాలా కాలం నుంచీ ప్రాబల్యం గల భారత ఔషధ పరిశ్రమ తన వ్యూహాన్ని ఇప్పుడు విస్తరణ నుంచి ఆవిష్కరణల వైపు మళ్లిస్తోంది. గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వాన కేంద్ర ప్రభుత్వం కూడా జనరిక్ ఔషధాల తయారీలో దేశ సామర్థ్యాన్ని స్థిరంగా ఉంచుతోంది. అదే సమయంలో ఈ అత్యాధునిక ఔషధ విభాగాల్లోనూ అధిక వాటా దక్కించుకునేలా దూరదృష్టిగల విధానాన్ని ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా 2026-27 కేంద్ర బడ్జెట్‌లో ₹10,000 కోట్లతో 'మిషన్ బయోఫార్మా మాన్యుఫ్యాక్చరింగ్ శక్తి' పేరిట ఒక పథకం ప్రకటన ద్వారా నిర్ణయాత్మక ముందడుగు వేసింది. తద్వారా బయోఫార్మా ఆవిష్కరణలకు, అధిక మూల్య ఉత్పత్తుల సహిత చికిత్సా విధానాలకు ప్రపంచ కూడలిగా ఎదగాలన్న సంకల్పాన్ని చాటింది. శాస్త్రవిజ్ఞాన సామర్థ్యాలను విస్తృతం చేయడం, ఆవిష్కరణాధారిత సంస్థలను ప్రోత్సహించడం సహా భావితరం ఔషధాల ఉత్పాదనలో భారత్‌ను అగ్రస్థానంలో నిలపడం ఈ దార్శనిక పథకం లక్ష్యం. ఈ మేరకు బయోలాజిక్స్, బయోసిమిలార్స్, ఆధునిక చికిత్స విధానాల్లో దేశీయ సామర్థ్యాలను ఇనుమడింపజేయడం ఈ కార్యక్రమం ప్రధాన ధ్యేయం. బయోఫార్మాస్యూటికల్స్ సహా లైఫ్ సైన్సెస్ రంగంలో పరిశోధన-అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. అలాగే ఔషధ విభాగం, శాస్త్ర-సాంకేతికతలు, బయోటెక్నాలజీ విభాగం చేపట్టిన 'ఫార్మా మెడ్‌టెక్' రంగాల్లోనూ పరిశోధన-ఆవిష్కరణలకు ఊతమిస్తుంది. అలాగే ఇతరత్రా పరిశోధన-అభివృద్ధి-ఆవిష్కరణల పథకం, బయోనెస్ట్ తదితర ప్రస్తుత కార్యక్రమాలకూ ఇది తోడ్పాటునిస్తుంది. వీటన్నిటి ద్వారా భారత ఆవిష్కరణావరణ వ్యవస్థ బలోపేతంతోపాటు పరిశ్రమ-విద్యాసంస్థల సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ మేరకు జనరిక్ ఔషధాల నుంచి ఆవిష్కరణాధారిత ఔషధాల ఆవిష్కరణ-తయారీ దిశగా విశిష్ట మార్పు పరమావధిగా ఈ ప్రణాళికలు రూపొందాయి.

'ఫెర్మెంటేషన్' ప్రక్రియ ఆధారిత ఉత్పాదక సామర్థ్యాలను విస్తృతం చేయడం ఈ వ్యూహంలో కీలకాంశం. యాంటీబయాటిక్స్, టీకాలు, ఎంజైమ్‌లు, బయోలాజిక్స్ తయారీకి ఇది ప్రాధాన్యమిస్తుంది. అయితే, ఈ వ్యూహాత్మక రంగం చిరకాలం నుంచీ దిగుమతులపై ఆధారపడి ఉంది కాబట్టి, మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధి-బదిలీ సౌలభ్యం, లక్షిత ప్రోత్సాహకాల ప్రదానం ద్వారా దేశీయ సామర్థ్యం పెంచి, ప్రపంచ పోటీతత్వం మెరుగుపరచాలని భారత్ కృషి చేస్తోంది.

అయితే, భారత క్లినికల్ పరిశోధనావరణ వ్యవస్థ విస్తరణకూ అంతే ప్రాధాన్యం ఉంది. దీనికింద 1,000 గుర్తింపు పొందిన క్లినికల్ ప్రయోగ కేంద్రాలు ఏర్పాటు కానుండగా, ప్రపంచ ఔషధ అభివృద్ధి గమ్యంగా భారత్ స్థాయిని ఇవి గణనీయంగా పెంచుతాయి. వ్యయ సానుకూలత, ఇనుమడిస్తున్న నైపుణ్య సహిత పరిశోధకుల బృందం ద్వారా సమర్థ, అధిక-నాణ్యత గల క్లినికల్ ప్రయోగాలకు భారత్ అపార అవకాశాలను కల్పిస్తుంది. అలాగే, నియంత్రణ చట్రాల బలోపేతం, సంస్థాగత సామర్థ్యాల పెంపు చర్యలు కూడా దేశాన్ని అంతర్జాతీయ ప్రమాణానుగుణం చేయగలవు. తద్వారా సత్వర ఆమోదాల సౌలభ్యంతో ప్రపంచ భాగస్వాములలో విశ్వాసాన్ని పెంచుతాయి.

భారత్ కొన్నేళ్లుగా 'పీఎల్ఐ' బల్క్ డ్రగ్ పార్క్ పథకాల తోడ్పాటుతో 'యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రీడియంట్స్ (ఏపీఐ), కీ స్టార్టింగ్ మెటీరియల్స్ (కేఎస్ఎం) స్థానికీకరణలోనూ శరవేగంతో పురోగమిస్తోంది. అందువల్లనే అంతర్జాతీయ స్థాయిలో భారత్ తయారీ మందుల ధరలు అత్యంత తక్కువగా ఉన్నాయి. అలాగే, పౌరులకు ఆరోగ్య సంరక్షణ వ్యయం కూడా అందుబాటులో ఉండేందుకు ఇది దోహదపడింది. ఇక ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన కింద దేశవ్యాప్తంగా 19,000కు పైగా జనౌషధి కేంద్రాలు లక్షలాది ప్రజలకు నాణ్యమైన జనరిక్ ఔషధాలను అందిస్తున్నాయి. కేన్సర్ వంటి అరుదైన, ప్రాణాంతక వ్యాధులకు చౌకగా మందుల లభ్యత సహా కీలక చికిత్సలపై కస్టమ్స్ సుంకం హేతుబద్ధీకరణ వంటి అనుబంధ చర్యలు ప్రాణరక్షక చికిత్సల సౌలభ్యం కల్పిస్తున్నాయి. దీన్ని పరిష్కరించడంతోపాటు దీర్ఘకాలిక ఆవిష్కరణల కొనసాగింపులో బలమైన ప్రభుత్వ-ప్రైవేట్ సహకారం అవసరం. భవిష్యత్తు పరంగా విధానపరమైన మద్దతు, సాంకేతికతల పురోగమనం, మార్కెట్ అవకాశాల సమ్మేళనంతో ఔషధ రంగానికి ఒక ప్రత్యేక వృద్ధి అవకాశం అందివస్తుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ₹4 లక్షల కోట్లకు పైగా విలువగల భారత సుస్థిర దేశీయ మార్కెట్ విస్తరణకు సిద్ధమైంది. రాబోయే దశాబ్దంలో కేవలం జనరిక్ ఔషధాల్లో అగ్రగామిగా నిలవడమే కాకుండా వినూత్న ఔషధాలు, ఫెర్మెంటేషన్ ప్రక్రియ ఆధారిత ఉత్పత్తులు, భవిష్యత్తరం చికిత్సలలో భారత్ అగ్రశక్తిగా ఆవిర్భవించగల స్థితికి చేరింది. అంతిమంగా ఆవిష్కరణాత్మక, పునరుత్థాన శక్తియుత భారతీయ ఔషధ రంగం నేడు ప్రపంచ పోటీతత్వంతో ఓ కొత్త దశలోకి ప్రవేశిస్తోంది. బయోఫార్మా 'శక్తి' కార్యక్రమం, విస్తరిస్తున్న క్లినికల్ మౌలిక సదుపాయాలు, లక్షిత తయారీ ప్రోత్సాహకాల వంటివాటి మద్దతుతో అధిక పరిమాణంపై ఆధారపడిన జనరిక్స్ కూడలి స్థాయి నుంచి అధిక మూల్యంగల బయోఫార్మా ఆవిష్కరణల అగ్రగామిగా దేశం రూపాంతరం చెందుతోంది. తద్వారా ప్రపంచ ఆరోగ్య సంరక్షణలో భారత్ పాత్రను బలోపేతం చేయడంతోపాటు గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆకాంక్షించిన వికసిత భారత్-2047 కింద విస్తృత లక్ష్యాల సాధనకు ఈ పరిణామశీల మార్పు దోహదం చేస్తుంది.


(వ్యాస రచయిత కేంద్ర ఆరోగ్య-కుటుంబ సంక్షేమ, రసాయనాలు-ఎరువులు శాఖల మంత్రి)



# నారాయణపురంలో ఆధ్యాత్మిక ప్రభ..

- హనుమత్ నామస్మరణతో పులకించిన మంత్రి పొంగులేటి నివాసం





**కల్లూరు వెలుతురు ఏప్రిల్ 14:** భక్తిశ్రద్ధలు... ఆధ్యాత్మిక పరిమళాల మధ్య కల్లూరు మండలం నారాయణపురం గ్రామం పులకించిపోయింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వగృహంలో హనుమాన్ చాలీసా పారాయణ ఘట్టం అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతూ సాగింది. మంగళవారం నాటి పవిత్ర ఘడియల్లో ఆంజనేయ స్వామి స్తోత్ర పారాయణంతో మంత్రి నివాసం ఆధ్యాత్మిక వేదికను తలపించింది.

**కుటుంబ సమేతంగా ఆధ్యాత్మిక ఆరాధన...**

ఈ పవిత్ర కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి మాతృమూర్తి పొంగులేటి స్వరాజ్యం సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆయన సతీమణి శ్రీలక్ష్మి రెడ్డి దంపతులు భక్తితో పారాయణం చేశారు. కుటుంబ సభ్యులందరూ ఏకమై సామూహికంగా హనుమాన్ చాలీసా పఠిస్తుంటే ఆ ప్రాంతమంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.

**శుభం భూయాత్ – రాష్ట్ర ప్రజల సంక్షేమం కోరుతూ..**

కేవలం ఆధ్యాత్మిక సాధనకే కాకుండా, లోక కళ్యాణార్థం, రాష్ట్ర ప్రజలందరి క్షేమం కోరుతూ ఈ పారాయణాన్ని నిర్వహించారు. "రామదూత" ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# అద్భుత బాల మేధావి "నోముల నిత్యశ్రీ"ని అభినందించి, సత్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

- 21 సెకన్లలో 60 తెలుగు సంవత్సరాలు.
- 40 సెకన్లలో 118 కెమిస్ట్రీ ఎలిమెంట్స్.
- కళ్లకు గంతలతో కీబోర్డ్ ప్లేయింగ్ ఢ రీడింగ్.
- మైసూరు దత్త పీఠం గోల్డ్ మెడలిస్ట్.
- అద్భుత ప్రతిభతో రికార్డుల మోత మోగిస్తున్న బాలిక "నోముల నిత్యశ్రీ"



**నల్లగొండ వెలుతురు ఏప్రిల్ 14:** అసాధారణ జ్ఞాపకశక్తితో, బహుముఖ ప్రజ్ఞాపాటవాలు ప్రదర్శిస్తూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్న నల్లగొండ జిల్లాకు చెందిన బాల మేధావి నోముల నిత్యశ్రీని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ఈరోజు ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా సత్కరించారు.

నల్లగొండకు చెందిన నోముల శ్రీనివాస్, లావణ్య దంపతుల కుమార్తె అయిన నిత్యశ్రీ, చిన్న వయసులోనే తన అద్భుత ప్రతిభతో పలు ప్రపంచ మరియు జాతీయ రికార్డులను నెలకొల్పడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. నిత్యశ్రీ సాధించిన విజయాలు జిల్లాకే కాకుండా రాష్ట్రానికే గర్వకారణమని ఆయన కొనియాడారు.

**ఈ సందర్భంగా నిత్యశ్రీ సాధించిన అరుదైన రికార్డులను మంత్రి ప్రస్తావించారు:**

**వరల్డ్ రికార్డు:** కళ్లకు గంతలు కట్టుకుని కేవలం 58 సెకన్లలో 100 ఫ్లాష్ కార్డ్‌లను గుర్తించి 'కలాం బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో చోటు సంపాదించడం విశేషం.

**వేగవంతమైన ప్రదర్శన:** 60 తెలుగు సంవత్సరాల పేర్లను కేవలం 21 సెకన్లలో, అలాగే రసాయన శాస్త్రంలోని 118 మూలకాలను (Elements) కేవలం 40 సెకన్లలో చెప్పి ఇండియా మరియు తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించింది.

**దైవ భక్తి – ప్రతిభ:** భగవద్గీత శ్లోక పఠనంలో మైసూరు దత్త పీఠం నుండి గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయం.

**– అసాధారణ శక్తి:** కళ్లకు గంతలు కట్టుకుని కీబోర్డ్ వాయించడం, పుస్తకాలు చదవడం మరియు వస్తువులను గుర్తించడం వంటి నిత్యశ్రీ నైపుణ్యాలు ప్రతి ఒక్కరినీ అబ్బురపరుస్తున్నాయి.

"చిన్నారి నిత్యశ్రీ అకుంఠిత దీక్ష, కఠిన సాధన వల్లే ఈ అసాధ్యమైన రికార్డులు సాధ్యమయ్యాయి. ఇలాంటి ప్రతిభావంతులైన పిల్లలను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. నిత్యశ్రీ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి, దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తం చేయాలని ఆకాంక్షిస్తున్నాను" అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యకు పెద్ద పీట





- తెలంగాణలో సమగ్ర అభివృద్ధి దిశగా ప్రజా ప్రభుత్వం
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌తో సామాజిక సమానత్వానికి నూతన మార్గం
- తెలంగాణ పాఠ్యాంశాల్లో అంబేద్కర్ చరిత్రను చేర్చాలి
- దళిత, గిరిజన, బీసీ, మైనార్టీల శ్రేయస్సే లక్ష్యం
- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**హైద్రాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా "విద్య ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం" అనే సిద్ధాంతంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పేర్కొన్నారు. మంగళవారం డా.బి ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకల సందర్భంగా ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి సమక్షంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంక్షేమ శాఖ

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సామాజిక న్యాయం, సమానత్వం లక్ష్యంగా పలు సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో దళిత, గిరిజన, బీసీ, మైనార్టీ వర్గాలకు తారతమ్యం లేకుండా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో సుమారు 25 ఎకరాల్లో రూ.200 కోట్ల వ్యయంతో "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్" ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ పాఠశాలలు భవిష్యత్ తరాలకు సమగ్ర విద్య, వ్యక్తిత్వ వికాసానికి కేంద్రాలుగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటు అభివృద్ధికి దోహదం చేస్తుందని అంబేద్కర్ పేర్కొన్న సిద్ధాంతం ప్రకారమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని ఆయన వివరించారు. దళిత, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచిన ఘనత ప్రజా ప్రభుత్వానిదని మంత్రి స్పష్టం చేశారు. ఈ చర్యల ఫలితంగా ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా దళిత విద్యార్థులు సివిల్స్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబర్చి ఐఏఎస్ , ఐపీఎస్ తో పాటు గ్రూప్–1, 2, 3, 4 వంటి పోటీ పరీక్షల్లో విజయాలు సాధిస్తున్నారని కొనియాడారు. 125 ఏళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి రూ.1000 కోట్ల నిధులు కేటాయించడం ద్వారా విద్యా రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా దళిత, గిరిజన, బడుగు వర్గాలు, మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎత్తిచూపుతూ ఐక్యతను పెంపొందించేందుకు రాహుల్ గాంధీ చేపట్టిన యాత్ర గొప్పదని మంత్రి కొనియాడారు. పార్లమెంట్‌లో అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడాలని ప్రమాణం చేసిన నాయకుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రజలు దొరల, నియంతృత్వ పాలనకు ముగింపు పలికి మార్పు కోరుకుని ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని మంత్రి గుర్తుచేశారు. ఈ ప్రభుత్వంలో దళిత వర్గాల నాయకులకు పెద్దపీట వేస్తున్నారని, తాను ఒక సాధారణ కార్యకర్త నుంచి మంత్రి స్థాయికి ఎదిగినదే ఇందుకు నిదర్శనమని అన్నారు.

తెలంగాణ పాఠ్యాంశాల్లో అంబేద్కర్ చరిత్రను చేర్చాలని సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఇది భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ దళిత జాతులకు చెందిన సాంప్రదాయ కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా కొమ్ము నాట్యం, డప్పు కళాకారుల ప్రదర్శనలు, మాదిగ దండోరా, బుర్రకథ, ఒగుడు, జాంబపురాణం వంటి ఎస్సీ కమ్యూనిటీ కళలు, వాటి వైవిధ్యభరిత రూపాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రముఖ ప్రజా గాయకులు ఏపూరి సోమన్న, పల్లె నర్సింహులు, 57 ఉపకులాల సాంస్కృతిక కళారూపాలు ఆటపాటలతో సభను ఉత్సాహభరితంగా మార్చాయి. అలాగే అంబేద్కర్ విగ్రహం వద్ద వీచీూ స్థాపకులు డా. బైరీ నరేష్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠికను పఠించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలోనే తొలి అంబేద్కర్ మ్యూజియంను కూడా సందర్శించారు. MNS ఆధ్వర్యంలో చిన్నారులకు ప్రకృతి, దళిత మేధావుల పేర్లు పెట్టడం, అక్షరాభ్యాసం నిర్వహించడం విశేషంగా నిలిచింది. అంబేద్కర్ ఆశయాలను కార్యరూపంలో నిజం చేస్తూ ప్రజా ప్రభుత్వం విద్యా, సంక్షేమ రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు సమానత్వ సమాజ నిర్మాణానికి బాటలు వేస్తున్నాయని మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, దానం నాగేందర్, నవీన్ కుమార్ యాదవ్, మందుల సామ్యులు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ప్రొఫెసర్ కోదండ రామ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# కాపు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

**కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాస్**



**విజయవాడ వెలుతురు ఏప్రిల్ 14:** సి.ఎమ్.గారిని నేరుగా బహిరంగంగా ప్రశ్నిస్తున్నాం వారు విధిగా స్పందించాలి...

గౌరవ సి.ఎమ్.గారూ బి.సి. ఎట్రాసిటీ యాక్ట్ ముసుగుతో అటు బి.సి.లకు, ఇటు కాపులకు మరియు ఇతర పేద ఓ.సి.లకు ఏక కాలంలో అన్యాయం చేయడం కాదు, మీకు చిత్తశుద్ధి ఉంటే టి.డి.పి.కి చెందిన బి.సి. అభ్యర్థిని ముఖ్యమంత్రిగా చేయాలి... KRPS డిమాండ్.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయాలను రోజురోజుకి అత్యంత దిగజార్చేస్తున్నారు. కేవలం ఓటు బ్యాంకే ప్రధాన అజెండాగా సమాజాన్ని కులాలవారీగా, మతాలవారీగా విడదీసి, విడదీసి విభజించి, విభజించి పాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో

ప్రస్తుత టి.డి.పి.కూటమి ప్రభుత్వ చర్యల కారణంగా సమాజంలో ఉన్న సుమారు 60% నుండి 65% ప్రజలకు అనగా ఎస్.సి., ఎస్.టి.లతో పాటు బి.సి.లకు కూడా రక్షణ చట్టం ఏర్పడితే మిగిలిన మైనార్టీ సమాజం అనగా కాపులు మరియు పేద ఓ.సి.లకు సుమారు 35% నుండి 40% ప్రజలకు రక్షణ ఏవిధంగా ఉంటుంది? రక్షణ చట్టాల పేర్లతో సమాజాన్ని కులాల వారీగా విడదీసేసి సామాజిక అశాంతికి దారితీసే నిర్ణయాలను ప్రభుత్వమే చేస్తున్న నేపథ్యంలో మిగిలిన మైనార్టీ సమాజానికి కూడా రక్షణచట్టాలను మేము డిమాండ్ చేస్తున్నాం. దేశంలో ఎక్కడాలేని బి.సి.ఎట్రాసిటీ యాక్ట్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రమే తీసుకొని వస్తూ సమాజాన్ని పాయ పాయలుగా విడదీసేస్తున్న వైనాన్ని ఆంధ్రద్రేశ్ రాష్ట్ర గౌరవ ప్రజానీకం గమనించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాం. కులాలను కలుపుతాం, కులాలను ఐక్యం చేస్తాం అని చెప్పిన మాటలకు భిన్నంగా నేడు టి.డి.పి. కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. కులాలను కలపటం మాట దేవుడెరుగు కులాలను మరింత దారుణంగా విడదీసేస్తున్న వైనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ప్రజానీకం గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కేవలం వారి కుర్చీలను కాపాడు కోవడం కోసం వారి రాజకీయ వారసత్వాన్ని నిలబెట్టుకోవడం కోసం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అత్యంత దిగజారుడు రాజకీయాలను ఆంధ్రప్రదేశ్‌లో టి.డి.పి. కూటమి ప్రభుత్వం వారు చేస్తున్న వైనాన్ని ప్రజలంతా గమనించాలని మనవి.

బి.సి.లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి అంత ప్రేమే ఉంటే వారి పార్టీకి చెందిన బి.సి. అభ్యర్థిని ముఖ్యమంత్రిగా చేసి వారు జాతీయరాజకీయాలలో మరింత ముందుకు వెళ్ళాలని, వారి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం. బి.సి.లపై చంద్రబాబునాయుడు చూపిస్తున్నది కపటప్రేమ, సవతితల్లి ప్రేమ మాత్రమే. వారి కుమారుడికి కుర్చీని పదిలం చేయడం కోసం అత్యంత నీచమైన కుల, మత రాజకీయాలను వారు చేస్తున్నారు. ఇది బి.సి.లు అంతా గమనించాలని మనవి. బి.సి. రక్షణ చట్టం ద్వారా బి.సి.లను తక్కిన సమాజానికి దూరం చేసేసి తద్వారా బి.సి.లను మరియు కాపులను కూడా శాశ్వతంగా రాజ్యాధికారానికి దూరంచేసే కుటిలరాజకీయ ఎత్తుగడే బి.సి.రక్షణచట్టం.

టి.డి.పి. ప్రభుత్వంలో కాపులకు రక్షణ వుందా? ప్రకాశం జిల్లా దారకానిపాడులో పట్టపగలు అత్యంత పాశవికంగా కాపు సామాజికవర్గానికి చెందిన కుటుంబంపై దాడిచేసి, హత్యచేసినది ఏ సామాజికవర్గం వారు? స్వర్గీయ వంగవీటి మోహనరంగాగారు అణగారినవర్గాలవారికోసం ఆమరణ నిరాహారదీక్షలో ఉండగా వారిని హత్యచేయించినది ఏ సామాజికవర్గం? ఎవరికి ఉంది రక్షణ? కాకినాడలో ఒక గుడిలో పూజారిగారి మీద అత్యంత దారుణంగా గత ప్రభుత్వంలో దాడి జరిగింది. మరి బ్రాహ్మణులకు రక్షణ అవసరం లేదా? గత ప్రభుత్వంలో బి.సి.లపై దాడులు జరిగాయని బి.సి.రక్షణ చట్టం తెస్తున్నాం అంటున్నారు. చాలా సంతోషం. మేము స్వాగతిస్తున్నాం. కాపులపైనా, బ్రాహ్మణులపైనా, ఇతర పేద ఓ.సి.లపైనా జరిగే దాడులకు ప్రత్యేక రక్షణ చట్టాలు అవసరం లేదా? కాపులు, బ్రాహ్మణులు, ఇతర పేద ఓ.సి.లు ఓటర్లుకాదా? వారి ఓట్లు మీకు అవసరం లేదా? గత ప్రభుత్వాధినేత నా ఎస్.సి.లు., నా ఎస్.టి.లు, నా బి.సి.లు, నా మైనార్టీలు అని అక్కడితో ఆగిపోయారు. అదే మాదిరిగా మీరు కూడా బి.సి.ల దగ్గరే ఆగిపోతారా? ఎంత కాలం ఈ ఓటు బ్యాంకు కుల, మత రాజకీయాలు చేస్తూ సమాజాన్ని విడదీసి విడదీసి... విభజించి విభజించి... పాలిస్తారు? ఇదేనా నాలుగు దశాబ్దాల మీ పాలనానుభవం? కులం పేరుతో, మతం పేరుతో, ప్రాంతం పేరుతో అభివృద్ధి ఆగిపోకూడదని మీరే నీతులు వల్లిస్తారు. మీ స్వార్థ రాజకీయాలకోసం అత్యంత నీచంగా కులాలను, మతాలను రోడ్లు ఎక్కించేది టి.డి.పి. ప్రభుత్వం మాత్రమే. దీనికి సంబంధించి అనేక ప్రత్యక్ష ఉదాహరణలు ఉన్నాయి. మేము మీడియా సమక్షంలో నిరూపిస్తాం. ఆంధ్రప్రదేశ్ గౌరవ ప్రజానీకం వాస్తవాలను గమనించి టి.డి.పి. కూటమి ప్రభుత్వాన్ని, కూటమిలోని ఇతర పార్టీ నాయకులను కూడా ప్రశ్నించాలని, ఈ కరపత్రం వారికి చేరేంత వరకూ, సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకూ దయచేసి షేర్‌చేసి వైరల్ చేయాలని కోరుచున్నాము.

**KRPS ప్రధాన డిమాండ్స్ :** సమగ్ర జనగణన, సమగ్ర కులగణన ద్వారా "ఎవరెంతో వారికంత" అనే సూత్రం ప్రకారం అందరికీ విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలు కల్పించాలి. సకల జనులకు, సకల కులాల వారికి సమధర్మం, సమన్యాయం, సామాజికన్యాయం చేయాలి. కాపులకు అటు బీసీలకు గానీ ఇటు ఓసీ లకు గానీ ఇబ్బంది లేకుండా కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాల వారికి జనాభా ప్రాతిపదికగా విద్య, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, స్థానికసంస్థ లలో 12% ప్రత్యేక రిజర్వేషన్స్ కల్పించాలి. బి.సి.లకు స్థానిక సంస్థలలోనే కాదు విద్య, ఉద్యోగాలలో కూడా 34% రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికగా అమలు చేయాలి. బి.సి.లకు చట్టసభలలో 33% రిజర్వేషన్స్ అని గౌరవ అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులిపేసుకోవడం కాదు ఆ మేరకు గౌరవ పార్లమెంటులో చట్టం చేయించాలి.

EWS 10% రిజర్వేషన్లను కాపులు మినహా మిగిలిన ఓ.సి. – బ్రాహ్మణ, క్షత్రియ, ఆర్యవైశ్య, రెడ్డి, కమ్మ, వెలమ, మార్వాడి, ముస్లిం, జైన్ తదితరులలోని పేదలకు కొనసాగించాలి. పేద ఓ.సి.లకు అనగా జుఔ పరిధిలోకి వచ్చేవారికి బి.సి.లతో సమానంగా అన్ని రకాల సౌకర్యాలు, మినహాయింపులు కల్పించాలి. బి.సి. రక్షణ చట్టాన్ని స్వాగతిస్తూ బి.సి. రక్షణచట్టం మాదిరిగా కాపులకు కూడా ప్రత్యేక రక్షణచట్టం కల్పించాలి. అదే విధంగా పేద ఓ.సి.లకు కూడా ప్రత్యేక రక్షణచట్టం కల్పించాలి.

పాల్గొన్నవారు ఖ౹ాూ రాష్ట్ర చైర్మన్ చనమల్ల ప్రసాదరావు, రాష్ట్ర కన్వీనర్ రావి శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ మాసాబత్తుల శ్రీనివాస్,రాష్ట్ర కో ఆర్డినేటర్స్ జానపాముల నాగబాబు, అమ్మా శ్రీనివాసనాయుడు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాట్నం రత్నాలు, రాష్ట్ర కో కన్వీనర్స్ బోడపాటి పెదబాబు, నల్లజర్ల రామారావు రాష్ట్ర కాపునాడు అధ్యక్షులు అర్జా రామకృష్ణ కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్దన్, లాయర్ రజని,కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాస్, ప్రజాకాపునాడు అధ్యక్షులు యర్రంశెట్టి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఏప్రిల్ 14:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడని, ఆయన చూపిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా, విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని,ఆయన చూపిన మార్గంలో నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రామారావు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు



# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలు

**అంబేద్కర్ జయంతి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసి పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్.**



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 14:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్ కలిసి బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలను దళితుల అభివృద్ధి ఎంతగానో చేశారని, సమాజంలో అన్ని వర్గాలకు సమాన న్యాయం చేకూరేలా కృషి చేశారని తెలిపారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత వాడలో ఏర్పాటు చేసిన న్యాయ బోజ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మహిళలతో కలిసి బంతి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, హరివర్ధన్ రెడ్డి నక్క ప్రభాకర్ గౌడ్, బండి రమేష్ ఇతర కాంగ్రెస్ ముఖ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు కంగారు పడొద్దు అధికారులతో

# సమన్వయం చేసుకుంటూ సహాయం చేయండి

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.**




**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 14:** మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు అగ్నిమాపక శాఖకు పూర్తి సమాచారం అందించాలని, సమాచార అందించడంలో ప్రజలు కంగారు పడకుండా బాధితులకు సహాయం చేసే విధంగా సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి, ఫైర్ శాఖ సిబ్బంది డి.కరుణాకర్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.

**వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ.**



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 14:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ లోని మహేశ్వరం, గాగిల్లాపూర్, చర్చి గాగిల్లాపూర్ గ్రామాలలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ గారి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు కుంటి నాగరాజు, కోర్ర శంకర్ నాయక్, సుధాకర్ రెడ్డి, వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్ నాయక్, నాయకులు ఊట్ల శ్రీహరి, నీరుడి గణేష్, ఊట్ల లక్ష్మీనారాయణ, జీతయ్య, నర్సింగ్ రావు, కృష్ణ, శంకర్, సాయిలు, బాలయ్య రమేష్, ఆకుల అశోక్, బాలక్రిష్ణ, రాజు, గాగిల్లాపూర్ లో మోరా అశోక్, గోపాల్ రెడ్డి, చెల్మల శివ, జగన్, బొట్ల నరసింహ, చెవిటి నర్సింగ్ రావు, ప్రవీణ్ నాయక్, బిక్షపతి, లక్ష్మణ్, దశరథ్, జ్ఞానేశ్వర్, మరియు స్థానికులు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## "దళితులకే కాదు.. దేశంలోని ప్రతి ఒక్కరికీ అంబేద్కర్ దేవుడు" ...మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి




**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 వెలుతురు:** భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు బాలానగర్ శోభనా సెంటర్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ ఎన్నో అవమానాలు, కష్టాలను ఎదుర్కొంటూ తన లక్ష్యాన్ని సాధించి భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. అంబేద్కర్ కేవలం దళిత వర్గానికే పరిమితమైన నాయకుడు కాదని, దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తికీ ఆయన మార్గదర్శకుడని, "అంబేద్కర్ ప్రతి భారతీయుడి దేవుడు" అని పేర్కొంటూ ఆయన ఆశయాలను అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిని శోభన బస్ స్టాప్ వద్ద ఘనంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్న ఆయన, తెలంగాణ దళిత సంక్షేమ సంఘం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా రూ.50 వేల విరాళాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, స్థానిక ప్రజలు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహోన్నత నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్



**కుత్బుల్లాపూర్ వెలుతురు ప్రతినిధి ఏప్రిల్ 14:** బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం 132 – జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల గ్రామం పోస్ట్ ఆఫీస్, పైప్ లైన్ రోడ్డు ప్రాంతాలలో నిర్వహించిన కార్యక్రమాలలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య లేకపోతే స్వేచ్ఛ అసంపూర్ణమని చదువు విలువను ప్రపంచానికి చాటిన మహోన్నత నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అశోక్, బేకు మోహన్, వెంకటేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే గణేష్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, బాల మల్లేష్, మాధవ రావు, వీరంశెట్టి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "జ్ఞానమే ఆయుధంగా మలచి కోట్లాది మందికి దిశానిర్దేశం చేసిన జ్ఞాన సూర్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్... సత్యం శ్రీరంగం..



**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 వెలుతురు:** భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక విప్లవకారుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కుకట్‌పల్లి నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా నివాళి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మూసాపేట్ అంబేద్కర్ నగర్ గూడ్స్ షెడ్ రోడ్, జనతానగర్ వడ్డెర బస్తి, అల్లాపూర్ సఫ్దర్ నగర్, కేపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్టాప్, దయారుగూడా, వై జంక్షన్, బాలానగర్ రాజు కాలనీ, ఫిరోజ్ గూడా, బోయిన్‌పల్లి చౌరస్తా, హస్మత్‌పేట తదితర ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు బొల్లు కిషన్, టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, "జ్ఞానమే ఆయుధంగా మలచి కోట్లాది మందికి దిశానిర్దేశం చేసిన జ్ఞాన సూర్యుడు అంబేద్కర్" అని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ వంటి విలువలను దేశానికి అందించిన మహనీయుడని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. యువత విద్య, చైతన్యం, ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, మేకల రమేష్, మధు గౌడ్, మల్లికార్జున్ యాదవ్, కృష్ణ రాజ్‌పుత్, తమ్మినేని ప్రవీణ్, సతీష్ గౌడ్ తదితరులతో పాటు అనేక మంది నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శంకర్పల్లిలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి**




**శంకర్పల్లి వెలుతురు ఏప్రిల్ 14 :** సామాజిక సమరసత వేదిక శంకర్పల్లి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంపత్ కుమార్ మాట్లాడుతూ, అంబేద్కర్ గారు చిన్ననాటి నుంచే పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకొని అపారమైన జ్ఞానాన్ని సంపాదించి ప్రపంచ మేధావిగా ఎదిగారని తెలిపారు. జీవితంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ దేశాన్ని గొప్పదిగా భావించి, ప్రతి పౌరుడు జాతీయ సమైక్యత మరియు సార్వభౌమత్వాన్ని కాపాడే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. అంబేద్కర్ గారు రెండు సంవత్సరాలు 11 నెలలు 18 రోజులు కృషి చేసి భారతదేశానికి మహత్తరమైన రాజ్యాంగాన్ని అందించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి, నాగిరెడ్డి, శంకరయ్య, శ్రీధర్ రెడ్డి, బసవరాజ్, బాలాజీ, రవీందర్, గంగాధర్, హరిశంకర్, రవీందర్ రెడ్డి, జంగయ్య, కృష్ణయ్య, రాములు, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, శ్రీను, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## సమాన హక్కుల కోసం అంబేద్కర్ పోరాటం చిరస్మరణీయం: ప్రేమ కుమార్..



**కూకట్ పల్లి ఏప్రిల్ 14 వెలుతురు:** కూకట్ పల్లి బాలానగర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ దళిత సంక్షేమ సంఘం నాయకుల ఆహ్వానం మేరకు సైబరాబాద్ మున్సిపల్ జనసేన పార్టీ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన దూరదృష్టి కలిగిన మహానాయకుడని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు ఆయన చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అంబేద్కర్ చూపిన సమానత్వం, విద్య, స్వాభిమానము, సామాజిక న్యాయం అనే మార్గంలో నడుస్తూ అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత ఆయన ఆలోచనలను అవగాహన చేసుకుని దేశాభివృద్ధిలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వరరావు, నాగేంద్ర, వేముల మహేష్, జెన్నీ సునీల్, పండుగ సూర్య, నరేశ్, ఎస్. సుధీర్, ఆర్. దీపక్, పోలెబోయిన శ్రీనివాస్, బంర్రెడ్డి రణదీప్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం: పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు చంద్రారెడ్డి



**కూకట్ పల్లి ఏప్రిల్ 14 వెలుతురు:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం అంబెడ్కర్ జయంతి ని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట లోని అంబెడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ముత్యం వెంకట్ రెడ్డి ,తాటి కిరణ్, లక్ష్మణ్, యాదగిరిశరత్ రెడ్డి ,రాజిరెడ్డి ,జగదీష్, పండు గౌడ్ ,మల్లేష్ యాదవ్ ,జగన్మోహన్ రెడ్డి, బాల్ రెడ్డి, ఆంజనేయులు, అంజి, బండారి నారాయన తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ ఆశయాలు నేటికీ మార్గదర్శి: మాధవరం రంగారావు..



**కూకట్ పల్లి ఏప్రిల్ 14 వెలుతురు:** భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని వివేకానంద డివిజన్ పరిధిలోని రిక్షా పుల్లర్స్ కాలనీ, వెంకటేశ్వర నగర్ 34వ బ్లాక్‌లోని అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా సమానత్వం, న్యాయం, మానవ హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుడని కొనియాడారు. కుల వివక్ష నిర్మూలన కోసం ఆయన చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వం, విద్య, స్వాభిమానాన్ని పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, ప్రవీణ్, ఆంజనేయులు, జగదీష్ గౌడ్, మనీష్, మధు, కొండల్‌రావు, బాబు, కృష్ణ, కుమార్, సోమయ్య, నర్సింలు, రవీందర్, వేముల రవి, శ్రీధర్, రాజశేఖర్, సుధీర్, అనిల్, వెంకటేష్, జై, వెంకటేశ్వరరావు, మోహన్ చారి, సంతోష్, సతీష్, హరీష్, వినయ్, నవీన్, సాయి, టి. కృష్ణారావు, ప్రదీప్, వెంకన్న, శ్రీను, శానప్ప, రాజు, సోమేష్, ప్రభాకర్, కాంతయ్య, అరవింద్, మల్లయ్య, రామ్మూర్తి, శైలజ, మాధవి రెడ్డి, రాధిక, సింధు, జయ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పూల మాల వేసి ఘనమైన నివాళులు అర్పించిన బొంగు రఘు గౌడ్.

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:అంబేద్కర్ గారి జీవిత లక్ష్యం సమాజంలో సమానత్వం తీసుకురావడం. కుల వ్యవస్థను వ్యతిరేకించి, అందరికీ సమాన హక్కులు రావాలని పోరాడారు"సమాజం లో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం ద్వారానే గౌరవం దక్కుతుందనే సందేశం ఇచ్చారు "అంబేద్కర్ గారి ఆశయాలను మనం పాటిస్తేనే ఘనమైన నివాళులు.

విద్య ప్రాముఖ్యత అంబేద్కర్ గారి ప్రసిద్ధ నినాదం విద్య ద్వారానే మన జీవితాన్ని మార్చుకోవచ్చు అనే విశ్వాసం, నమ్మకం కల్పించి, పేదలకూ, వెనుకబడిన వారికి విద్య అందాలని కృషి చేశారు

"విద్యనే మన శక్తి, మన భవిష్యత్తు ఉ ఇదే అంబేద్కర్ గారి గొప్ప సందేశం"

"అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరిస్తూ సమానత్వం, విద్య, న్యాయం ఉన్న సమాజాన్ని నిర్మిద్దాం"

"జాతి, మతం, వర్గం అన్న భేదాలు లేకుండా సమానత్వం కోసం కృషి చేశారు.



# రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లింపులు చారెడు కొత్తగా చేరేవి బారెడు

**- గుట్టలుగా పేరుకుపోతున్న రిటైర్మెంట్ బకాయిలు**

**- సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్, రిజిస్ట్రార్ మరియు భారత రాష్ట్రపతి కి మూకుమ్మడి లేఖలు**

**- ఇంజమూరి రఘునందన్, పెన్షనర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు**



హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14: పదవీ విరమణ ప్రయోజనాలను చెల్లించాలంటూ ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై దాఖలైన సుమారు 572కు పైగా కోర్టుధిక్కరణ పిటిషన్ పై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు గురువారం ఇటీవల విచారణ చేపట్టిన సందర్భంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ అదేమీ ప్రభుత్వ సొమ్ము కాదని, అది వారి సొంత సొమ్ము అని, పెండ్లి, పిల్లల చదువులు వంటి అవసరాలకు దాచుకున్న వాళ్ళ సొమ్ములు ఉపయోగపడటంలేదని వ్యాఖ్యానించారు. అయినా ప్రభుత్వ వైఖరిలో ఏ మాత్రం మార్పులేదు. కోర్టుకు వెళ్లిన వారికే, కమీషన్లు ఇచ్చేవారికే ఆర్థిక శాఖ బిల్లులు మంజూరు చేస్తుందని ప్రభుత్వం కోర్టు కేసులతో నిమిత్తం లేకుండా పెన్షనర్లందరికీ వారికి రావలసిన బకాయిలు సకాలంలో చెల్లించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

ప్రజా ప్రభుత్వంలో రిటైర్మెంట్ సమయంలో విశ్రాంత జీవితం గడపాల్సిన వారు ధర్నాలు, ఆందోళన లు చేయాల్సిన పరిస్థితి రావడం చాలా బాధాకరం.

పెన్షనర్లకు ఇవ్వాల్సిన బకాయిలు చెల్లింపుల వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలు వ్యవహరిస్తున్న తీరుపై రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు, తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు పెండింగ్ బకాయిలు చెల్లించకుండా ఆర్థిక శాఖ ముప్పుతిప్పలు పెడుతున్నదని రగిలిపోతున్నారు. పదవీ విరమణ ప్రయోజనాల కోసం చెప్పులు అరిగేలా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పైసా విదల్చడం లేదని రిటైర్డు ఉద్యోగులు అరిగోసపడుతున్నారు.

**ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు 15వేల కోట్ల బకాయిలు:**

ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగులకు ఇప్పటి వరకు రూ.6వేల కోట్ల వరకు పెండింగ్ బకాయిలు చెల్లించారు. ఇంకా చెల్లించాల్సినవి రూ.15వేల కోట్ల వరకు ఉన్నాయని తెలుస్తుంది. డీఏ పెండింగ్ బకాయిల కోసం ఉద్యోగులు కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నా ముఖ్యమంత్రి కనికరించే పరిస్థితిలో లేరని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగుల బకాయిల కోసం ప్రతి నెలా రూ.700 కోట్ల చొప్పున 2025 జూన్ నెల నుంచి ఆర్థిక శాఖ బిచ్చమేస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఉద్యోగులు మండిపడుతున్నారు.

రిటైర్ అయ్యి రెండు సంవత్సరాలు దాటినా పదవీ విరమణ ప్రయోజనాలు చెల్లించడం లేదని తెలంగాణ రాష్ట్ర పెన్షనర్లు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే 81 మంది రిటైర్డు ఉద్యోగులు అకాల మరణం చెందారనీ, డబ్బులు లేకపోవడంతో తగిన చికిత్సలు చేయించుకోలేక కొందరు, మానసికంగా ఆందోళనకు గురై మరికొందరు, పెళ్లీడుకొచ్చిన పిల్లలకు పెళ్లిళ్లు చేయలేకపోతున్నామనే ఆవేదనతో మరికొందరు ఇలా మనోవేదనకు గురై చనిపోతున్నారు . మరి ఈ చావులకు ఎవరు బాధ్యత వహిస్తారు. ప్రతి నెలా ఉద్యోగులకు రూ. 700 కోట్లు విడుదల చేస్తూ తీపి కబురు, లక్షలాది మంది ఉద్యోగులకు శుభవార్త అంటూ ప్రచార ప్రసార సాధనాల్లో ఉదరగొడుతూ ప్రచారం చేసుకోవడం తప్ప రిటైర్డు ఉద్యోగులకు ఒరిగిందేమీ లేదు. రైటర్డ్ ఉద్యోగులకు వాళ్ళ పైసలు వాళ్ళకే చెల్లిస్తూ తీపి కబురు అని ప్రచారం చేయడం దుర్మార్గం. జీపీఎఫ్, లీవ్ సరెండర్, లీవ్ ఎన్కాష్మెంట్, మెడికల్ రీయింబర్స్మెంట్, టీజీఎస్ఐసీ వంటి బిల్లుల కోసం ప్రతి నెలా విడుదలచేస్తున్న రూ.700 కోట్లను.. రూ.1,500 కోట్లకు పెంచాలని డిమాండ్లు చేస్తున్నా, సీఎం, డిప్యూటీ సీఎం లకు ఏమాత్రం చెవికి ఎక్కడం లేదు. ఈ ఏప్రిల్ నెల వేతనాల నుండైనా ప్రతి నెల పెన్షనర్ల బకాయిలు, పెండింగ్ బిల్లుల కోసం కనీసం రూ.1,500 కోట్లైన కేటాయించాలని కోరుతున్నారు. ఫలితంగా బకాయిలన్నీ కొన్ని నెలల్లో చెల్లింపులు జరిగే ఆస్కారం ఉంటుంది. ఉద్యోగ ఉపాధ్యాయ జెఏసి,రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అనేక ఉద్యమాలు చేస్తున్నాయి. 2024 మార్చి నుండి రిటైర్ అయిన ఉద్యోగులు వేదికలేర్పర్చుకొని ఉద్యమాలు చేస్తున్నారు. బీజేపి ఎమ్మెల్సీలు నిరాహారదీక్షలు చేశారు. అయినా ప్రభుత్వం బకాయిల చెల్లింపులో మీనమేషాలు లెక్కిస్తుంది.

ఈ పరిస్థితుల్లో సామాజికవేత్త బక్కా జడ్సన్ గారు పెన్షనర్లకు అండగా నిలుస్తుండడాన్ని రిటైర్ ఉద్యోగులు అభినందిస్తున్నారు. హర్షిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యం, నిర్లిప్తతకు నిరసనగా వారు వ్రాసిన లేఖను సుప్రీం కోర్టు ప్రజా ప్రయోజన వ్యాజ్యంగా స్వీకరించింది. అందుకు మద్దతుగా రాష్ట్రంలోని రిటైర్డ్ ఉద్యోగులు అందరూ ఈ నెల 15 వ తేదీన సామూహికంగా సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గారికి, రిజిస్ట్రార్ గారికి మరియు భారత రాష్ట్రపతి గారికి లేఖలు వ్రాయాలని, తెలంగాణ రాష్ట్రంలోనీ పెన్షనర్లు అందరూ అందుబాటులో ఉన్న పోస్టాఫీసులకు వెళ్ళి మూకుమ్మడిగా అట్టి లేఖలు పోస్టు చేయాలి. తమకు రావలసిన బకాయిల సాధనకోసం ప్రభుత్వం పై వత్తిడి పెంచడం కోసం ప్రతి ఒక్క పెన్షనర్ విధిగా బక్క జడ్సన్ గారి పిలుపుకు స్పందించి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్, రిజిస్ట్రార్ మరియు భారత రాష్ట్రపతి గారికి వ్రాసిన లేఖలు పోస్ట్ ఆఫీసుల్లో పోస్ట్ చేయాల్సిన బాధ్యత మన పెన్షనర్ల మీద ఉంది అని ఇంజమూరి రఘునందన్, పెన్షనర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు అన్నారు.

# పార్టీలకతీతంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ లంత ఏకమై ఓట్లు వేసుకున్నపుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అసలైన నివాళి

**బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**






హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హంస అధ్యక్షుడు నామ సైదులు ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించి ఆర్ట్స్ కళాశాల నుండి ఎన్ సి సి వరకు 2కె రన్ నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిన్నతనం నుంచి అస్పృశ్యత అంటరానితనం వంటి ఎన్నో అవమానాలను ఎదుర్కొని భవిష్యత్తులో నా జాతి బిడ్డలకు ఇలాంటివి జరగవద్దని తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని అన్నారు.ఆయన రాసిన రాజ్యాంగం తోనే బడుగుల జీవితాలలో వెలుగులు నిండాయని, మహనీయుల జయంతి వర్ధంతుల సందర్భంగా దండలు వేసి మర్చిపోకుండా ఎన్నికలు వచ్చినప్పుడు పార్టీలకతీతంగా ఎస్సీ ఎస్టీ బీసీలంతా ఐక్యమై ఓట్లు వేసుకుని రాజ్యాధికారం సాధించినప్పుడే అంబేద్కర్ కు అసలైన నివాళి అని అన్నారు.

# జార్జి రెడ్డి 54వ వర్ధంతి సందర్భంగా పీడీఎస్‌యూ బైక్ ర్యాలీ



హైదరాబాద్, వెలుతురు ఏప్రిల్ 14: విప్లవ విద్యార్థి నాయకుడు జార్జి రెడ్డి 54వ వర్ధంతి సందర్భంగా పీడీఎస్‌యూ హైదరాబాద్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ముసరాంబాగ్ టీవీ టవర్ చౌరస్తా నుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో సుమారు 50 మంది విద్యార్థి కార్యకర్తలు పాల్గొన్నారు.ర్యాలీ నగరంలోని ప్రధాన మార్గాల మీదుగా కొనసాగి, జార్జి రెడ్డి స్థూపం వద్దకు చేరుకుంది. అక్కడ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జార్జి రెడ్డి ఆలోచనలు నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కే. గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి కే. వంశీ కుమార్, జిల్లా నాయకులు ప్రవీణ్, ధనరాజు, శ్రీనాథ్, శశి, వంశీ, నరసింహా, సూర్య, ధనుష్, వాసు, సుదర్శన్, మహేష్, అరుణ్, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్లలో గ్రామపంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**ప్రతి ఒక్కరు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలి**

**ఆరుట్ల గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్**



మంచాల వెలుతురు ఏప్రిల్ 14:మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆరు ట్ల గ్రామపంచాయతీ పాలకమండలి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలోఅంబేద్కర్ చిత్రప టా నికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా గ్రామసర్పంచ్ మానిపా టి శోభా కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాం గం వల్లనే ఈరోజు నేను సర్పంచ్ గా సీట్లో కూర్చున్నానని సంతోషం వ్యక్తం చేశారు ప్రతిఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ప్రకారం నడుచుకోవాలి ఆయన అడుగుజాడల్లో నడవాలి అని అన్నా రు కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పంది శేఖర్ కొండిగారి శ్రావణ్ కుమార్ అన్నంగళ్ళ జగ న్నాథం మంకు మమత వినోద్ మందమాధవి మోహన్ పున్నంరాము రావుల జంగయ్య మనిపాటి భాను ప్రసాద్ మాడుగుల బాలమని కృష్ణ గౌడ్ మొగ్రిపద్మ ఐలయ్య మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ లాలగారి మణెమ్మ సాతిరిసత్యం సొసైటీ మాజీ డైరెక్టర్ కొంగర జనార్దన్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్యగౌడ్ తపాస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు పూజారి రమేశ ముదిరాజ్ గ్రామ పంచాయతీ కరోబార్ సాతిరి శంకర య్యతదితరులుపాల్గొన్నారు



రంగారెడ్డి జిల్లా వెలుతురు ఏప్రిల్ 14:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం రోజున బైరమల్గూడ చౌరస్తాలో పూలమాల వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సురిగి నరసింహా గౌడ్ మరియు హైకోర్టు అడ్వకేట్ కొలుకులపల్లి కిష్టయ్య ఎర్రోజు కిషోర్ చారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మంచాలలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు







మంచాల వెలుతురు ఏప్రిల్ 14:మంచాల మండలం భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆరుట్ల గ్రామంలో ముందుగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువే సి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

**ఆరుట్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నూకంబాలరాజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలోఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆనం గల్ల యాదయ్య వార్డు సభ్యుడు ఆనంగల్ల జగన్నాథం మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ ఇందిరమ్మ కమిటీసభ్యుడు చెరుకు నరసింహాగౌడ్ పంబాల బుగ్గరాములు గుడ్డిమల్లచంద్రయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

**ఆరుట్ల గ్రామంలో బీజేపీ పార్టీ కొత్తపల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో**

ఆరుట్ల గ్రామంలో బిజెపి పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొత్తపల్లిశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నుకంరాజు ముదిరాజ్ సొసైటీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కొంగర జనార్ధన్ రెడ్డి బిజెపి పార్టీ జిల్లానాయకుడు పాండాల జంగయ్యగౌడ్ మాజీ వార్డు సభ్యుడు మందమోహన్ రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

**మంచాల మండల కేంద్రంలో ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు**

మంచాల మండలం కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజాసంఘాల నాయ కుడు కంబాలపల్లి భాస్కర్ అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘ నంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కొండిగారి ప్రసాద్ పాల్గొన్నారు

**మంచాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వింజమూరీ రాంరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు**

మంచాల మండలం కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ జయంతి వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వింజమూరీ రాంరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి జ యంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువ ర్ధన్ రెడ్డి మంచాల మండలం ఎంపిటిసిల ఫోరంమాజీ అధ్య క్షుడు ఎద్మ నరేందర్ రెడ్డి మంచాల గ్రామ స ర్పంచ్ ఏర్పుల మానస వినయ్ కాంగ్రెస్ పార్టీనాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి చీమల జంగయ్య అనంగల్ల యాదయ్య పల్లాటి జయానందం గుడిమల్లచంద్రయ్య మార సురేష్ గ్యార జగన్ రావుల శ్రీనివాస్ లింగం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి నూకం బాలరాజు యశమోని శేఖర్ కసరమోని రాజేష్ అనంగల్ల జగన్నాదం రావుల నాగరాజు బుడిగల పరమేష్ రావుల ఆనంద్ తదితరులు పాల్గొన్నా రు

**ఆరుట్లలో తపస్ ఉపాధ్యాయ సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రమేశ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు**

ఆరుట్ల గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తపస్ ఉపాధ్యాయ సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పూజారి రమేశ ముదిరాజ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల లువే సి జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు ఈకార్యక్ర మంలో తపాస్ ఉపాధ్యాయ సంఘం సభ్యులు యు వకులు తదితరులు పాల్గొన్నారు

**మంచాల మండలం కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చీరాల రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు**

మంచాల మండలం కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మం డల అధ్యక్షుడు చీరాల రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలకుపూల మాలలు వేసి జ యంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**నార్కట్ పల్లి వెలుతురు ఏప్రిల్ 14:** మంగళవారం నాడు నార్కట్ పల్లిఆర్టీసీ డిపోలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలను ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ (2409/90) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు బీమనపల్లి రామచంద్రం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ గారు కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా భారతదేశానికి జ్ఞానం, సమానత్వం, న్యాయం అనే మూడు ప్రధాన మూల సూత్రాలను అందించిన మహానేత అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, గౌరవం కల్పించే గొప్ప గ్రంథమని, అదే దేశాన్ని శక్తివంతమైన ప్రజాస్వామ్యంగా నిలబెట్టిందని తెలిపారు. భారత అభివృద్ధి విద్య, అవగాహన, సామాజిక న్యాయం మీద ఆధారపడి ఉంటుందని, అంబేద్కర్ ఆలోచనలు యువతకు మార్గదర్శకమని అన్నారు. సమాజంలో ఇంకా ఉన్న అసమానతలను తొలగించేందుకు యువత ముందుండాలని, జ్ఞానం ద్వారానే నిజమైన స్వేచ్ఛ సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి లింగాల వేణుగోపాల్, డిపో ఇంచార్జి మదనచారి, గ్యారేజ్ అసిస్టెంట్ మేనేజర్ బెల్లి సత్తయ్య, సీనియర్ అసిస్టెంట్ జి. విజయ్ కుమార్, డిపో అసిస్టెంట్ సెక్రటరీ బడే బోగేష్, కోశాధికారి గడ్డం ముత్యాలు, జిల్లా అసిస్టెంట్ సెక్రటరీ వంటెపాక అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు పందుల యాదయ్య, జిల్లా నాయకులు రవీందర్, ఏడీసీ కర్ణాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్ లో కేటీఆర్ తో కలిసి డా.బి ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



**నార్కట్ పల్లి వెలుతురు ఏప్రిల్ 14:** భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషిని స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు కట్టుబడి పని చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## అంబేద్కర్ జయంతి సందర్బంగా ఆర్. కృష్ణయ్య చే సన్మానం.



**మోత్కూర్, ఏప్రిల్ 14,(వెలుతురు న్యూస్ ):** రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య గారి ఆధ్వర్యంలో జరిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జరిగిన కవి సమ్మేళనము మరియు పంద్యాల మహేశ్వర్ రచించిన పుస్తకావిష్కరణ సభలో అంబేద్కర్ గూర్చి రాసిన కవిత్వాన్ని రాసి వినిపించినందుకు ఆర్.కృష్ణయ్య గ,రచయిత నాలేశ్వరం శంకర్ మోత్కూర్ కవిబ్రహ్మ మోత్కూరి బ్రహ్మచారిని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు




**భువనగిరి ఏప్రిల్, 14(వెలుతురు న్యూస్):** భువనగిరి పట్టణ లోని స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహనియలు ఎతీ ఎతీ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నిసంగి విద్యా సాగర్ గారు పూల మల వేసి నివాళులు అర్పించరు ఈ సందర్భంగా వారు మాట్లాడు తు మహనీయులు ఆశయ సాధన గురించి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి అని తెలిపారు ఈ కార్యక్రమం శారదా యాదగిరి సురేష్ సోమయ్య బొమ్మ వెంకటేష్ ఎడమ ప్రవీణ్ తదితరులు పాల్గున్నారు

## ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ జయంతి



**మునుగోడు, ఏప్రిల్ 14 (వెలుతురు ):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాలు, రాజకీయ పార్టీలు,కుల సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని చీకటి మామిడి గ్రామం నుండి ఆ గ్రామ వాసి చింతల లోకేష్ అధ్యక్షతన ఆ మహనీయుని ఆశయాలు సాధించాలనే సంకల్పంతో యువకులు,గ్రామ పెద్దలు,మాజీ ప్రజా ప్రతినిధులు కలిసి ర్యాలీ నిర్వహించి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో మారగొని అంజయ్య గౌడ్,జీడిమడ్ల బిక్షం,సింగం సైదులు,వగ్గు శేఖర్, గండు లక్ష్మయ్య, పాలకూరి దశరథ, జీడిమెట్ల శివరాజు, జీడిమడ్ల జగన్, మారగొని రాజు, ఎరుకొండ రవితేజ,ఒగ్గు రమేష్,చింతల అంజయ్య,కింగ్స్ యూత్, జై భీమ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డా, బీఆర్ అంబేద్కర్

# చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం

### డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ ఖ్యాతి పొందారు

### మోదీన్ పురం సర్పంచ్ సగరపు సునీత ప్రసాద్



**వేముల వెలుతురు ఏప్రిల్ 14:** బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాంగాన్ని నిర్మించి మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డా, బీఆర్ అంబేద్కర్ అని చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం అని నిరూపించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు రుణపడి ఉంటామని సర్పంచ్ సగరపు సునీత ప్రసాద్ అన్నారు. మంగళవారం డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మోదీన్ పురం జీపీ దగ్గర ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలకు అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన డా, బీఆర్ అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఈ ఉత్సవాలు ఇంత ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ విద్యాభ్యాసం నుండి కుల వివక్షత ఎదుర్కొన్నారని, అలాంటి వివక్షతను తొలగించాలన్న ఆలోచనతో చాలా మార్పులు వచ్చాయని తెలిపారు. ప్రజా సంక్షేమం, ప్రజా అభివృద్ధికి హక్కులు కల్పించే లక్ష్యంతో బడుగు బలహీన వర్గాల వారికి సమాన హక్కులు సాధించాలన్న ధ్యేయంతో రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ కు మనము ఋణపడి ఉంటామని ఉద్బోధించారు. ప్రపంచంలో ఉన్న గొప్ప చదువులు చదువుకొని న్యాయ, ఆర్థిక, సామాజిక, సాంఘిక వంటి అనేక శాస్త్రలు చదివారని, లండన్ లో ఎకనామిక్స్ చదివి ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేసుకున్నారు. రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి సరైన ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే హక్కు కల్పించారని, అంతేకాకుండా అందరికి సమానంగా మానవహక్కులు కల్పించారని అన్నారు. సామాజిక, ఆర్థిక సమానత్వం రావడానికి మనమందరం ఇంకా కృషి చేయాలని, హక్కుల కోసం అందరూ బాధ్యత వహించాలని, విద్య ఆరోగ్యం గురించి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. వెనుకబడిన, బడుగు, బలహీన, వెనుకబడిన, మైనార్టీల వర్గాల కోసం తెలంగాణ ప్రభుత్వం సూర్యాపేట జిల్లాలో 3 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టిందని, తొండ, చిలుకూరు, గడ్డిపల్లి లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం ఒక్కొక్క స్కూల్ కు రూ. 200 కోట్ల ఖర్చు చేస్తుందని వివరించారు. అదే విధంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు అత్యాధునిక సదుపాయాలతో వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, గొప్ప మహానీయుడు, అని కొనియాడారు. బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలతో పాటు స్త్రీలకు కూడ అనేక హక్కులు కల్పించారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారానే ఈ స్థానంలో ఉన్నానని తెలిపారు.

బడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని మహిళా రిజర్వేషన్లు, మహిళలు చదువుకోవడానికి కూడా అనేక అవకాశం కల్పించారన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సంతోష్, వైస్ సర్పంచ్ కాకి శేఖర్ రెడ్డి , వార్డ్ మెంబెర్స్ వెంకటేష్, లక్ష్మి,నాయకులు కన్నం జానయ్య .కోటయ్య, మస్తాన్ ,వెంకన్న,గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**నార్కట్‌పల్లి, వెలుతురు ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ, జయంతి సందర్భంగా నార్కట్‌పల్లి పట్టణం పండుగ వాతావరణంలో కళకళలాడింది. అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని పట్టణమంతా నీలి జెండాలు, తోరణాలతో అలంకరించబడింది. నార్కట్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాల నుండి యువకులు, దళిత సంఘాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మునుగోడు చౌరస్తా నుండి అమ్మనబోలు చౌరస్తా వరకు డీజే పాటలు, నినాదాలతో నీలి కండువాలు ధరించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాలు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని ఐక్యతను చాటారు. ఈ సందర్భంగా మాట్లాడిన నిర్వాహకులు, అంబేద్కర్ గారు భారత రాజ్యాంగాన్ని నిర్మించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, వెనుకబడిన వర్గాలు, మహిళలకు ఓటు హక్కు కల్పించి రిజర్వేషన్లు అందించారని పేర్కొన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి పాలన కొనసాగిస్తున్నప్పటికీ గ్రామాలు, పట్టణాల్లో కుల వ్యవస్థ కొనసాగడం దుర్మార్గమని విమర్శించారు. కుల వివక్షను విడనాడి, మనిషికి మనిషి విలువనిస్తూ సమానత్వాన్ని సాధించినప్పుడే అంబేద్కర్ ఆశయాలు నెరవేరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి చిరుమర్తి యాదయ్య అధ్యక్షత వహించారు. ఈ వేడుకల్లో లింగాల వేణుగోపాల్,లోడింగి శ్రవణ్ కుమార్, చింతపల్లి బయన్న, ఆది మల్ల నరసింహ, మేడి నరసింహ, చింత సైదులు, చిరుమర్తి సైదులు, వడ్డేపల్లి నాగరాజు, చింత లక్ష్మణ్, అల్లే పరమేష్, లింగాల యాదయ్య, మాదాసు నరసింహ, బోడ శంకర్, మాదాసు నరేష్, బోడ ఎల్లయ్య, పెంద్యాల శంకరయ్య, బకరం జనార్ధన్, ,వంగాల రాందాస్, గడ్డం పశుపతి, కొమ్ము శ్రీను, చింత సుధాకర్, చింత ప్రమీల, మంద మహేష్, లింగాల రమేష్,ఆది మల్ల గోవర్ధన్, మంద సుధాకర్, మేడి శ్రీకాంత్, బొంతల పాండు, కత్తుల దాసు, చెరుకుపల్లి రామలింగం, చెరుకుపల్లి గోపాల్, బాకీ అర్జున్, వంగాల నాగయ్య, మంద శ్రావణ్, జిల్లా మహేష్, దైద నాగరాజు, భాషాపాక రవి, బుర్రి ఎల్లేష్, మందగిరి, గోసుల భద్రాచలం, బోడ సత్యనారాయణ, వీసం మల్లయ్య, చందా సురేందర్, పెరుమాండ్ల రవి, మాదాసు రవి, చిరుమర్తి ఉపేందర్,

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135వ జయంతి

### మరిపడిగా గ్రామంలో నూతన విగ్రహ ఆవిష్కరణ



**గుండాల ఏప్రిల్ 14,(వెలుతురు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని మరిపడిగ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్వహణ కమిటీ అధ్యక్షులు పానుగంటి విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత రెడ్డి విగ్రహావిష్కరణ చేశారు. ఆవిష్కరణ అనంతరం ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావడం నాకు చాలా సంతోషకరమని భారతదేశం ఇంత స్వేచ్ఛగా ఉండడానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే ముఖ్య కారణమని ఆ రాజ్యాంగం ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని ప్రతి ఒక్కరు జీవితంలో అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. అంబేద్కర్ విద్యార్థి దశలో చదువుకోవడానికి ఎలాంటి వసతులు లేకపోయినా వీధి దీపాల కింద చదువుకొని ఇంతటి గొప్ప వ్యక్తిగా ఎదిగాడని ఇప్పటి తరంలో ఉన్న విద్యార్థి దశలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా ఆయన ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు అంబేద్కర్ లాగా కావాలని కోరారు .ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు పానుగంటి విజయ్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి సహకరించిన గ్రామ పెద్దలకు గ్రామ ప్రజలకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడపు కుమార్,ఉప సర్పంచ్ చొప్పరి సోమయ్య, తాంద్ర శోభన్ బాబు, వెల్లంకి సోమనసింహారెడ్డి, దుంపల శ్రీనివాస్, దుడుక ఉప్పలయ్య,సింగారం సునీత ఉప్పలయ్య, గూడపు కుమార్,పానుగంటి నరసింహ,పానుగంటి సురేష్,గోల్కొండ రవి,పానుగంటి యాదగిరి,గూడెపు పరుశరాములు, గూడెపు కుమార్ స్వామి, తోటకూరి శ్రీనివాస్ ,పాలడుగు సంజీవ,గ్రామ వార్డు సభ్యులు, వివిధ పార్టీ అధ్యక్షులు, గ్రామ యువత మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 14:** భారతీయ జనతా పార్టీ రామన్నపేట మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి అధ్యక్షతన భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డా॥ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇన్చార్జి నకిరేగంటి మొగులయ్య మండల ఇన్చార్జి కొరివి శంకర్ పాల్గొని వారు మాట్లాడుతూసమాజంలో అసమానతలను తొలగించి, సకల జనులకు సమన్యాయం చేకూర్చాలన్న బాబాసాహెబ్ ఆశయాలను నిజం చేస్తూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' స్ఫూర్తితో ముందుకు సాగుతోంది.

సామాజిక సాధికారత దిశగా మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చారిత్రక అడుగులే ఆమహనీయునికి మనం అర్పించే నిజమైన నివాళి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మనం అంజయ్య జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ గౌడ్ సీనియర్ నాయకులు కట్ట యాదయ్య గోపవరం ధర్మరాజు మద్దెలపూరి ఐలయ్య జిల్లా లక్ష్మీనారాయణ రాపోలు స్వామి బీజేవైఎం జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి సైదులు మండల జనరల్ సెక్రటరీలు బెజ్జంకి శివకుమార్, జంగిలి సత్యనారాయణ ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజని, బట్టి రమేష్. కార్యదర్శులు బతక్క నరేష్, బందెల సంజీవ రేపాక లింగస్వామి బిజెపి నాయకులు వావిళ్ళ సంతోష్, ఐలాపురం అశోక్, మచ్చ మహేష్, బోయపల్లి ప్రవీణ్, బతక్క సైదులు, వీరమల్ల గణేష్, సురవి మల్లేష్, బొడ్డుపల్లి సైదులు, సిల్వర్ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



# కత్తితో కాకుండా కలంతో యుద్ధం చేసిన యోధుడు అంబేద్కర్

### ఎమ్మెల్యే కుంభం

### అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదానం ప్రారంభించిన అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి ఏప్రిల్ 14,(వెలుతురు న్యూస్ ):** కత్తితో గన్నుతో కాకుండా కలంతో పెన్నుతో పోరాట యుద్ధం చేసి గెలిచిన యోధుడు అన్ని వర్గాలకు హక్కులను సాధించిన ధీరుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు అన్నారు. ఈరోజు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, పచ్చల కట్ట సోమేశ్వరాలయం చైర్మన్ శ్రీ కొల్లూరి రాజు, 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విగ్నేష్, యువజన కాంగ్రెస్ నాయకులు పడిగల రేణుక ప్రదీప్ లు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ గారికి నివాళులర్పించిన అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి మాట్లాడుతూ కత్తితో కాకుండా కలంతో ఎలా పోరాడాలో గన్నుతో కాకుండా పెన్నుతో సమాజ అసమానతలపై తిరుగుబాటు చేయాలో అంబేద్కర్ గారిని చూసి నేర్చుకోవాలని, ఈ ప్రపంచంలో అత్యంత జ్ఞానవంతుడు సుమారుగా 32 డిగ్రీలు సంపాదించిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ గారు అని, ఐక్యరాజ్యసమితి అగ్రరాజ్యం అమెరికా యావత్ ప్రపంచం అంతా అంబేద్కర్ గారిని కీర్తించడం అంటే భారతదేశానికి అంబేద్కర్ గారు తీసుకువచ్చిన గుర్తింపు అందరం అర్థం చేసుకోవాలని ప్రపంచంలో భారతదేశం ఈ స్థాయిలో ఉందంటే అంబేద్కర్ గారు రచించిన పటిష్టమైన రాజ్యాంగమే కారణమని అన్నారు. అంబేద్కర్ గారి స్ఫూర్తితో అందరం ముందుకు వెళ్లాలని సుమారు 1000 మంది రోగులు వారి బంధువులు పేదలు సామాన్య ప్రజలకు అన్నదానం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేష్ చిస్తి, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, కౌన్సిలర్ సుమయ్య తబస్సుశీ, తాహీరా బబ్లు, జంగిటి వినోద్, గుర్రాల శ్రీనివాస్, నాయకులు దర్గాయి గణేష్, జాలిగం శివ, నీలం నరసింహ, దర్గాయి శ్యామ్ కుమార్, కుతాడి సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పూల మాల వేసి ఘనమైన నివాళులు అర్పించిన బొంగు రఘు గౌడ్.



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:**అంబేద్కర్ గారి జీవిత లక్ష్యం సమాజంలో సమానత్వం తీసుకురావడం. కుల వ్యవస్థను వ్యతిరేకించి, అందరికీ సమాన హక్కులు రావాలని పోరాడారు"సమాజం లో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం ద్వారానే గౌరవం దక్కుతుందనే సందేశం ఇచ్చారు "అంబేద్కర్ గారి ఆశయాలను మనం పాటిస్తేనే ఘనమైన నివాళులు.

విద్య ప్రాముఖ్యత అంబేద్కర్ గారి ప్రసిద్ధ నినాదం విద్య ద్వారానే మన జీవితాన్ని మార్చుకోవచ్చు అనే విశ్వాసం, నమ్మకం కల్పించి, పేదలకూ, వెనుకబడిన వారికి విద్య అందాలని కృషి చేశారు

"విద్యనే మన శక్తి, మన భవిష్యత్తు ఉ ఇదే అంబేద్కర్ గారి గొప్ప సందేశం"

"అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరిస్తూ సమానత్వం, విద్య, న్యాయం ఉన్న సమాజాన్ని నిర్మిద్దాం"

"జాతి, మతం, వర్గం అన్న భేదాలు లేకుండా సమానత్వం కోసం కృషి చేశారు.

# జహీరాబాద్ లో ఘనంగా డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు...



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 15:**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. అంబేద్కర్ సంఘాల ఆహ్వానం మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. దేశానికి ఆయన అందించిన రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమాన హక్కులు కల్పించే గొప్ప గ్రంథమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలు సమాజంలో సమానత్వం, న్యాయం సాధించడానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సామాజిక న్యాయం సాధనకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఐ=ఖజజ సభ్యుడు షేక్ ఫరీద్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, మాజీ పట్టణ అధ్యక్షుడు యాకూబ్, కౌన్సిలర్లు అబ్దుల్లా, గౌస్ గౌరీ, జాకీర్, మహిపాల్, దీపక్, విశ్వేశ్వర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు శివప్ప, లక్ష్మీకాంత్, ఇతర నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లో 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన....

## ప్రజలకు ప్రతిజ్ఞ పోస్టర్ విడుదల...



**జహీరాబాద్ వెలుతురు, ఏప్రిల్ 14:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా, డీజీపీ మరియు చీఫ్ సెక్రటరీ ఆదేశాల మేరకు జహీరాబాద్ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం (డే-2) నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ శెట్కర్, ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ మంత్రి చంద్రశేఖర్, రాజుఔ×చీ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అలాగే జహీరాబాద్ పట్టణ సీఐ శివలింగం, టౌన్ ఎస్ఐ వినయ్ కుమార్, కోహిర్ ఎస్ఐ నరేష్, చిరగ్పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి, ఎస్ఐ జగదీష్ మరియు ఇతర పోలీసు సిబ్బంది హాజరయ్యారు.కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల నాయకులు, సభ్యులు, విద్యార్థులు, ప్రయాణికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ శెట్కర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, పౌరుల బాధ్యతలను తెలియజేసే ప్రతిజ్ఞ పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రజలు రోడ్డు నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు పేర్కొన్నారు.

# జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిపై కమిషనర్ ఆకస్మిక తనిఖీ

## అక్రమ వసూళ్లపై కఠిన చర్యలు హెచ్చరిక...

## రోగుల ఫిర్యాదులపై స్పందన...

## బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి, సేవల నాణ్యత పెంపుపై దృష్టి...



**జహీరాబాద్ వెలుతురు, ఏప్రిల్ 14:**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ కవిత కలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించిన అధికారులు, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని సిబ్బందికి సూచించిన అధికారులు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం, సమయపాలన లోపం ఉంటే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సిబ్బంది హాజరు విషయంలో పారదర్శకత కోసం బయోమెట్రిక్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ అంబులెన్స్ సేవల్లో రోగుల వద్ద డీజిల్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా ప్రసవం కోసం ఆసుపత్రికి వచ్చే మహిళల వద్ద నుండి డెలివరీ అనంతరం రూ.600 నుంచి రూ.800 వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై కమిషనర్ స్పందించారు. రోగుల వద్ద నుండి ఎలాంటి అక్రమ వసూళ్లు జరిగినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోగులకు నాణ్యమైన, ఉచిత వైద్య సేవలు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

## విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సిద్దు రావణ...



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సిద్దు రావణ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తరతరాల అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడి సాధించిన విజయానికి అంబేద్కర్ ప్రతీక అని కొనియాడారు. ఆయన వేసిన ప్రతి అడుగు ఒక విప్లవాత్మక ఆత్మగౌరవ కేకగా మారిందని పేర్కొన్నారు. ప్రతి మనిషికి సమానత్వం, న్యాయం దక్కాలన్నదే అంబేద్కర్ పోరాటం ప్రధాన సందేశమని తెలిపారు. అంబేద్కర్ జ్ఞానం ఆకాశంత విస్తారమైందని, ఆయన త్యాగం అమూల్యమని అన్నారు. "నా స్వేచ్ఛ, నా స్వాతంత్ర్యం, నా స్వాభిమానం అంబేద్కరొ నా అక్షరం, నా ఆత్మగౌరవం అంబేద్కర్" అంటూ ఆయనపై తమ గౌరవాన్ని వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం నిరంతరం పోరాడటమే తమ ఏకైక లక్ష్యమని, సామాజిక న్యాయం సాధనతో పాటు రాజ్యాధికారమే తమ అంతిమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, బాలరాజ్, నరసింహ, దశరథ్, అశోక్, రఘుపతి, రమేష్, బేగరి రాజన్న, నాగమయ్య, సందీప్, కృష్ణ, శ్రీకాంత్, నాని, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మొగుడంపల్లి మండలంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

## ధనశ్రీ గ్రామంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు...

## పాల్గొన్న బీజేపీ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్...



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:**సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలంలోని ధనశ్రీ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్ పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. దేశానికి రాజ్యాంగాన్ని అందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడిగా ఆయనను అభివర్ణించారు. సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పేందుకు అంబేద్కర్ ఆశయాలు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సామాజిక న్యాయం సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి యువతకు ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిద్దప్ప, సుధాకర్ రెడ్డి, రమన్న, ఓంకార్, కళాకర్, దేవరాజ్, శ్రీనివాస్, చిరంజీవి, ఉమేష్, దళిత నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక న్యాయానికి మార్గదర్శి అంబేద్కర్

## కోహిర్‌లో ఘనంగా జయంతి వేడుకలు...

## - కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్...



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, కౌన్సిలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కోహిర్ చౌకీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ మాట్లాడుతూ, దేశ స్వతంత్రానంతరం రాజ్యాంగ రూపకల్పనలో డా. బీఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం కల్పించే విధంగా ఆయన రూపొందించిన రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.బడుగు, బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించి, వారికి రాజకీయ, సామాజిక, ఆర్థిక హక్కులు అందించే దిశగా అంబేద్కర్ చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే విలువలను భారత రాజ్యాంగంలో ప్రతిష్ఠించిన మహనీయుడిగా ఆయనను గుర్తుచేశారు. అంబేద్కర్ చూపిన మార్గం నేటి సమాజానికి ఎంతో అవసరమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. సమాన అవకాశాలు కలిగిన సమాజ నిర్మాణం ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కూడా అంబేద్కర్ సేవలను స్మరించుకుని, ఆయన స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ వేడుకల్లో వివిధ వార్డుల కౌన్సిలర్లు, యువ నాయకులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డా బాబాసాహెబ్ అంబెడ్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి

## రాజ్యాంగ నిర్మాత ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలి...

## మాజీ జడ్పీటిసి భాస్కర్....



**జహిరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:**మహనీయులు డా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ జడ్పీటీసీ సభ్యులు స్వప్నభాస్కర్. ఈ సందర్భంగా జడ్పీటీసీ స్వప్న భాస్కర్ మాట్లాడుతూ మహనీయులు డా బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడిచి అయన వేసిన బాటను మనం అనుసరించినప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వారు అవుతామని, దేశం స్వతంత్రం సాధించిన అనంతరం అట్టడుగు వర్గాల వారికి ఓటు హక్కు కల్పించి పాలకులను నేరుగా మనమే ఎన్నుకునే అవకాశం కల్పించిన ఘనత అయనదే అని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జ్యోతిప్రవీణ్, సొసైటీ చైర్మన్ సిద్దిలింగయ్య స్వామి, మాజీ సర్పంచ్ లు శివ స్వామి, శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సత్యనారాయణ,ఉప సర్పంచ్ ఆంజనేయులు, మెంబర్ లు కాశప్ప,దిలీప్, విష్ణు, ధన్యప్ప, మక్సూద్, నాయకులు బసయ్య స్వామి, ఈసం పటేల్, భద్రు స్వామి, యూనూస్ ఖాన్, గ్రామ పెద్దలు రాంచందర్ పంతులు, అశోక్, నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు నివాళులు అర్పించిన బిజెపి మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్...





**తిమ్మాపూర్ వెలుతురు ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు తిమ్మాపూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు అధ్యక్షులు చింతం శ్రీనివాస్ మహాత్మ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చింతం శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మహాత్మా నగర్ గ్రామ పారిశుద్ధ కార్మికులకు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర గా, బిజెపి నాయకులు, కార్యకర్తలు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కానుగంటి మధుకర్ రెడ్డి, వేల్పుల ఓదెలు, రామిడి మహేందర్ రెడ్డి, పిట్టల మహేష్, మహాత్మా నగర్ గ్రామస్తులు పాల్గొన్నారు..

**మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ ను సన్మానించిన రామకృష్ణ కాలనీ బిజెపి నేతలు....**

తిమ్మాపూర్ మండల బీజేపీ నూతన అధ్యక్షులుగా ఇటీవల నియామకమైన చింతం శ్రీనివాస్ ను రామకృష్ణ కాలనీ గ్రామ బిజెపి నేతలు శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు, న్యాయవాది సుగుర్తి జగదీశ్వర చారి, బూత్ అధ్యక్షులు కోతి రాజు, రేగూరి సుగుణాకర్, సిద్ధ చిరంజీవి తో పాటుగా సీనియర్ బీజేపీ నాయకులు గుజ్జుల రాజిరెడ్డి,దుర్గంటి శేఖర్ రెడ్డి, ఎడ్ల భూంరెడ్డి,వేల్పుల ఓదయ్య,సోన్నాకుల తాపాల్. శ్రీనివాస్, రాజు,తాళ్లపెల్లి మల్లయ్య,శాబోలు గణేష్, అలువాల లింగమూర్తి,భూతం దేవ్, బాలాజీ, తుర్పాటి శ్రీనివాస్, పోలవేణి ఓదెలు,బోళ్ల శంకర్, గంగు రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయాల్లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 14:** కరీంనగర్ నగరపాలక సంస్థ 7 డివిజన్ బిజెపి కార్యాలయంలో బిజెపి సీనియర్ నాయకులు తోట సాగర్ ఆధ్వర్యంలో 135వ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవుదుర్తి శ్రీనివాస్ గారు, మరియు సీనియర్ సిటిజన్ అధ్యక్షులు సుధాకర్ సార్ , రాంరెడ్డి, నాలువల రాజేందర్సార్ , గరెపల్లి సత్యనారాయణ , లక్ష్మినారాయణ ,దామోదర్సార్ , నర్సింహా రెడ్డి, ప్రకాష్,సుధాకర్ కాలనీ పెద్దలు సాయి ప్రసాద్, రవికిరణ్, సందీప్, సతీష్, హరీష్,తదితరులు పాలుగోన్నారు.

**అశోక్ నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో....**

కరీంనగర్ అశోక్ నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు




. ఇట్టి కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమా రాణి . వెంకటరమణ , డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించిన టిడబ్ల్యూజేఎఫ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఏప్రిల్ 14** అంబేద్కర్ అందరివాడుప్రపంచ మేధావి. భారత రాజ్యాంగ నిర్మాత జాతిపిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదినమును పురస్కరించుకొని మంగళవారము జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టి డబ్ల్యూజెఎఫ్



జాతీయ కౌన్సిల్ సభ్యుడు కృష్ణచారి, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్ లు మాట్లాడుతూ అంబేద్కర్ మన దేశానికి దిక్సూచి అనే అన్నారు. మన దేశంలోనే కాకుండా ప్రపంచమంతా కూడా గుర్తించిన మేధావి కేవలము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. మన జాతిపిత అంబేద్కర్ ఏ కులానికో, ఈ వర్గానికో, ఏ మతానికో చెందిన వ్యక్తి కాదని ఈయన అందరివాడు అని తెలిపారు. కొన్ని శక్తులు ఈయన పేరును చెరిపివేయాలని చూస్తున్నారు కానీ ఈయన పేరును ఎవరు కూడా చెరిపి వేయలేరని ఈయన చరిత్రలో నిలిచిపోయే వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు కృష్ణమూర్తి ,జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్కల వేణు, డాకురి మోహన్, నర్సింలు,సాయిలు, హరీష్,రాజు రావు, రాజేష్, కాషా గౌడ్, చాట్ల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# "మహనీయుల స్ఫూర్తితో ఐక్యతను చాటుదాం"



**భువనగిరి ఏప్రిల్ 14,(వెలుతురు న్యూస్ ):** మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రామ్ ల స్ఫూర్తితో అణగారిన వర్గాల ఐక్యతను చాటుదామని మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నాయకులు అన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భీమ్ యాత్ర ప్రారంభం సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటిత పరచి విద్యా ఆవశ్యకతను తెలిపిన మహనీయుడు జ్యోతిరావు పూలే అయితే ఈ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించి మనుషులందరూ సమానమే అని సమాన హక్కులు కల్పించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని అలాగే హక్కులు అనేవి అడుక్కుంటే రావని పోరాడి సాధించుకోవాలని చెప్పిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.వారు సూచించిన మార్గాలను, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం ముందుకు సాగాలని అన్నారు.భారత రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాల ప్రజలు అందిపుచ్చుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భీమ్ యాత్ర హైదరాబాద్ చౌరాస్తా నుండి ప్రారంభమై నల్గొండ చౌరస్తా, జంఖాన్ గూడా, బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా, పాత బస్టాండ్ నుండి తిరిగి అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది.

యాత్ర లో పాల్గొన్న... బట్టు రాంచంద్రయ్య,నాగరం అంజయ్య , బర్రె జహంగీర్,దొనకొండ రాములు సురుపంగా శివలింగం,వీణ ఇలియస్, కర్తల శ్రీనివాస్ ,ఇటుకల దేవేందర్, కుతడి సురేష్, నాగరం శంకర్, కనుకుంట్ల రమేష్ కోటి, చింతల శివ ,వనం రాజు, కారుపటి రాజు,బర్రె నరేష్, కౌన్సిలర్స్, బొంతల నర్సింగ్ రావు, జాలిగం విగ్నేష్, బర్రె పూజిత, బట్టుపల్లి అనురాధ, బర్రె ప్రమీల, గాయపక శ్రవణ్,జాలిగం శివ,కాశపక మహేష్ ,ఆనంపట్ల కృష్ణ, దుబ్బ రామకృష్ణ మాదిగ సురేష్, వద్దేపల్లి దాస్ ,హాస్టల్ విద్యార్థులు, జైభీం ఆటో యూనియన్ తదితరులు పాల్గొన్నారు...

# రాజ్యాంగ నిర్మాతకు ఘననివాళి అంబేద్కర్ జయంతిలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఏప్రిల్ 14:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం భారత రాజ్యాంగ నిర్మాత సామాజిక న్యాయానికి ప్రతీక అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నంనియోజకవర్గంలోని కమ్మగూడ చింతపల్లిగూడా ఇబ్రహీంపట్నం నంది వనపర్తి కుర్మిద్ద యాచరంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిపాల్గొన్నారు ఈసందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి విన మ్రంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యేఆయన ఆశయాలు సమానత్వ సమాజ నిర్మాణానికి మార్గదర్శ కమ ని అని అన్నారు విద్య హక్కులుసామాజిక న్యాయం కోసం అంబేద్కర్ గారు చేసిన సేవలు యుగయుగాల పాటు చిరస్మరణీ యమని అన్నారుఇబ్రహీంపట్నం అభివృద్ధితో పాటు ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా తన కృషి కొన సాగుతుందని



అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రజాసేవే తన లక్ష్యమని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశా రుఈకార్యక్రమంలో రాష్ట్రరోడ్డుడవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డిస్థానిక ప్రజాప్రతినిధు లుమాజీ ప్రజాప్రతినిధులు నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు

# అంబేద్కర్ కలలుగన్న సమాజ స్థాపనకు కృషి

## బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వరా చారి

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 14:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కలలుగన్న సమసమాజ స్థాపన కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వరా చారి పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మునిపంపుల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,అంబేద్కర్ కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని కొనియాడారు. దేశం లో ప్రతి రాజకీయ పార్టీపై అంబేద్కర్ ప్రభావ ముందని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి



వచ్చాక అంబేద్కర్ చిత్రపటాన్ని పార్లమెంట్లో ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. అవకాశం వచ్చిన ప్రతిసారి డాక్టర్ అంబేద్కర్ వారసత్వాన్ని బీజేపీ గౌరవించిందని, 1990లో బీజేపీ మద్దతుతో ఉన్న ప్రభుత్వం ఆయనకు అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని ప్రదానం చేసిందని గుర్తు చేశారు. అంబేద్కర్ జీవి తానికి సంబంధించి ఐదు ప్రధాన ప్రదేశాలను గుర్తించి పంచతీర్థాలుగా అభివృద్ధి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ యాదాసు లక్ష్మణ్ సీనియర్ నాయకులు దోగిపర్తి భాస్కర్, ఏలూరు రవి, సిందం లింగయ్య, గుండాల అంజయ్య, చొల్లేటి చంద్రశేఖరాచారి, బూడిద కిరణ్, కర్నాటి నరేష్, నేత కర్నాటి రాము, బూడిద మల్లేష్, పాలాల శేఖర్, కూరెళ్ళ రామకృష్ణ, గాదే స్వామి, సురపల్లి వీరేందర్, బూడిద గణేష్, కన్నెకంటి వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఒక దర్శనిక నాయకుడు, సాంఘిక సంస్కర్త....

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో జిల్లా సహ సంఘ చాలకులు ఎలగందుల సత్యనారాయణ.




**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 14:** భారతమాత ముద్దుబిడ్డ , భారతరత్న , రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక దార్శనిక నాయకుడు, సాంఘిక సంస్కర్త అని ఆర్ఎస్ఎస్ జిల్లా సహసంఘ చాలకులు ఎలగందుల సత్యనారాయణ కొనియాడారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ బాధ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎలగందుల సత్యనారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి తీవ్రమైన కుల వివక్షను ఎదుర్కొన్నప్పటికీ, తన అద్భుతమైన విద్యా విజయాల ద్వారా ఆ సవాళ్లను అధిగమించి రాజ్యాంగ రూపకర్త అయ్యారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యొక్క అత్యంత ప్రసిద్ధ నినాదం " చదువుకోండి, పోరాడండి, సంఘటితం అవ్వండి ." ఈ శక్తివంతమైన మూడు పదాల సందేశం సామాజిక సంస్కరణలకు స్ఫూర్తినిస్తుందన్నారు. మన దేశ అత్యున్నత చట్టమైన రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన పోషించిన అసాధారణ పాత్ర కారణంగా డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ ను భారత రాజ్యాంగ పితామహుడయారన్నారు. "స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వాన్ని బోధించే మతం పట్ల హిందూ శబ్దానికి . హిందుత్వానికి విస్తృతమైన సమగ్రమైన నిర్వచనం ఆ రోజుల్లోనే అంబేద్కర్ ఇచ్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. చివరగా అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించారని తెలిపారు. ఈకార్యక్రమంలో విభాగ్ ప్రచారక్ భానుచందర్ , విభాగ్ ప్రచార ప్రముక్ శంకరయ్య , మండల కార్యవాహ కామారపు ప్రసాద్ స్వయంసేవక బంధువులు పాల్గొన్నారు. మాధవ సేవా సమితి కరీంనగర్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కరీంనగర్లోని కేశవ నిలయం లో సమితి ప్రధాన కార్యదర్శి కామరపు ప్రసాద్, సభ్యులు ఎల్లశికి జలపతి రావు సంఘ ప్రముఖుల సమక్షంలో కార్యక్రమం జరిగింది.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలోనే అత్యధికంగా 189 యూనిట్ల రక్త సేకరణ

## ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం,ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘాలను అభినందించిన కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఏప్రిల్ 14** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో భారత రాజ్యాంగ రూపశిల్పి మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),ఎస్సీ,ఎస్టీ జిల్లా ఉపాధ్యాయ సంఘం సంయుక్తంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ మహనీయుల జయంతి సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం, ప్రభుత్వ వైద్యశాలలోని చికిత్స పొందుతున్న వారి కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా రక్తదానం చేసిన వారికి హెల్మెట్లను అందజేసిన కామారెడ్డి రక్తదాతల సమూహము, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్,ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాలను అభినందించడం జరిగింది.తల సేమియా వ్యాధితో బాధపడే చిన్నారులు వేసవికాలంలో రక్తం దొరకక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారికోసం మరిన్ని రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఐవిఎఫ్ సెంట్రల్ అడ్వైజర్ బోర్డ్ చైర్మన్,రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడు అని,భారత రాజ్యాంగాన్ని రూపొందించి బడుగు బలహీన వర్గాల కోసం ఎంతగానో పాటుపడిన వ్యక్తి జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం కొత్త ఆలోచనకు నాంది పడుతుందని,189 యూనిట్ల రక్తాన్ని అంబేద్కర్ జయంతి సందర్భంగా సేకరించడం రాష్ట్రంలోనే మొదటిసారి అని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి రక్తదాన శిబిరాలను ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని ఇప్పటివరకు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ఆధ్వర్యంలో ఆరు వేల యూనిట్ల రక్తాన్ని మూడు సంవత్సరాల కాలంలో సేకరించడం జరిగిందని చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.రక్తదానం చేసిన రక్త దాతలకు ప్రశంస పత్రాలను,హెల్మెట్ లను అందజేయడం జరిగింది.రక్తదానం చేసిన ఉపాధ్యాయులకు ప్రశంస పత్రాలను కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకటి, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్,ఐవిఎఫ్ రాష్ట్ర నాయకులు కట్ట రవి కుమార్,నరేష్,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్,కామారెడ్డి రక్తదాతల సమూహా అధ్యక్షుడు జమీల్ హైమద్,ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్,కోశాధికారి వెంకటేష్, సలహాదారులు శనిశెట్టి శ్రీనివాస్,యువజన విభాగం అధ్యక్షుడు ఎర్రం ఈశ్వర్,రక్తదాతల సమూహా ఉపాధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్,పర్ష వెంకటరమణ,జాలిగామ శ్రీకాంత్,కొత్త బీమ్ రాజ్,రాజన్న రాజయ్య,వంశీకృష్ణ,కాంబ్లీ కిషన్ వంశీకృష్ణ,ఎంఈఓ లు ఎల్లయ్య, జోసఫ్,రాజు,అంబేద్కర్ సంఘాలు యువజన సంఘాలు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర డీ జీ పీ బి.శివదర్ రెడ్డి కి పూల మొక్క అందించి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఏప్రిల్ 14** తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర లు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం డీజీపీ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలతో జిల్లా కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సు "అంబేద్కర్ ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకం"

### న్యాయమూర్తుల అభిప్రాయం



**కుషాయిగూడ, ఏప్రిల్ 14 (వెలుతురు):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కుషాయిగూడలోని జిల్లా కోర్టులో ఘనంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమం న్యాయవాదులు, న్యాయమూర్తులు, న్యాయసేవా సిబ్బంది సమక్షంలో ఉత్సాహభరితంగా సాగింది. సదస్సుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సంస్థ చైర్మన్ వి. బాల భాస్కర్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ భారత రాజ్యాంగానికి రూపకర్తగా దేశానికి చేసిన సేవలు అపారమని కొనియాడారు. సమానత్వం, న్యాయం, సామాజిక న్యాయంపై ఆయన చూపిన మార్గం నేటికీ ప్రాసంగికమని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నయ్య తన ప్రసంగంలో అంబేద్కర్ 135వ జయంతి ప్రాముఖ్యతను వివరించారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సత్తు రవీందర్ సమన్వయం చేశారు. న్యాయమూర్తులు దుర్గ ప్రసాద్, ప్రశాంతి, రాజు లాడే, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు. సదస్సులో పాల్గొన్న న్యాయవాదులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆలోచనలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని, న్యాయపరమైన విలువలను సమాజంలో మరింత బలపరచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా అంబేద్కర్ ఆశయాలను పునరుద్ఘాటిస్తూ, న్యాయం, సమానత్వం వంటి విలువలను విస్తృతంగా చర్చించడం విశేషంగా నిలిచింది.

# సేవా పథంలో ముద్ర వేసిన చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం

### కార్యవర్గానికి ఘన వీడ్కోలు, నూతన బృందానికి బాధ్యతల బాట



**కాప్రా, ఏప్రిల్ 14 (వెలుతురు):** మేడ్చల్ జిల్లా చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం 2023ఉ2026 కాలానికి పనిచేసిన అధ్యక్షుడు మరియు కార్యవర్గ సభ్యులకు ఆదివారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. యాప్రాల్‌లోని సంఘం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో, ఉత్సాహభరితంగా సాగింది.

ఈ కార్యక్రమానికి సంఘం ప్రస్తుత అధ్యక్షుడు తులసి జనార్దన్ స్వామి, నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు వకులాభరణం అశోక్ కుమార్ సంయుక్త ఆధ్వర్యం వహించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటయోగి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా గత మూడు సంవత్సరాలుగా సేవలందించిన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి, అభినందన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, గత కార్యవర్గం జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి, పేద ప్రజలకు సహాయం అందించడం ద్వారా సంఘానికి మంచి గుర్తింపు తీసుకువచ్చిందని ప్రశంసించారు. విద్య, వైద్యం, ఆధ్యాత్మిక సేవల రంగాలలో చేసిన కృషి విశేషమని కొనియాడారు. రాష్ట్ర అధ్యక్షుడు లయన్ అశ్వాపురం వేణుమాధవ్ మార్గదర్శకత్వంలో సంఘ అభివృద్ధికి చేసిన సేవలను ప్రత్యేకంగా గుర్తుచేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటయోగి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సంఘం భవిష్యత్తు మరింత వెలుగొందాలంటే నూతన కార్యవర్గం సమన్వయంతో, సేవా భావంతో ముందుకు సాగాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను విస్తరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సన్నిధి శ్రీనివాస్, అధ్యక్షుడు గజవెల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పెరంబుదూర్ రమేష్, మహిళా ఉపాధ్యక్షురాలు సాకేతపురం లలిత, సంప్రదాయ కార్యదర్శి తిరునగరి నర్సింహమ్, సహాయ కార్యదర్శి రామానుజపురం శ్రీనివాస్, జిల్లా సలహాదారు తిరుక్కొవెల కేశవ్ కుమార్, ప్రచార కార్యదర్శి వెంకటయోగి రామచంద్ర మూర్తి, యాప్రాల్ అధ్యక్షుడు పెరంబుదూర్ రంగనాథ్, మహిళా ఉపాధ్యక్షురాలు తులసి అనురాధ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంఘాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

# సామాజిక న్యాయానికి అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శనీయం...మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ...



కూకట్ పల్లి ఏప్రిల్ 14 వెలుతురు: భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ నగర్, శివమ్మ కాలనీలలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాలకు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ కూడా పాల్గొని అంబేద్కర్ ఆశయాలను స్మరించారు. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలోని పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగ పరంగా ఎన్నో చట్టాలు తీసుకువచ్చిన మహనీయుడని కొనియాడారు. సామాజిక న్యాయం సాధన కోసం అంబేద్కర్ చేసిన పోరాటం చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, దళిత నాయకులు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "నేను కూడా అంబేద్కర్"అనే కార్యక్రమంతో కూకట్ పల్లిలో చైతన్య జ్యోతి - చిన్నారుల్లో రాజ్యాంగ విలువల జాగృతి..



**కూకట్ పల్లి ఏప్రిల్ 14 వెలుతురు:** జవహర్ బాల్ మంచ్ ఆధ్వర్యంలో "నేను కూడా అంబేద్కర్" అనే ప్రేరణాత్మక కార్యక్రమం కూకట్ పల్లి ప్రగతి నగర్ కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సమన్వయకర్త జిట్టా సునీల్ యాదవ్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమం చిన్నారుల్లో సామాజిక చైతన్యాన్ని రగిలించింది. ఈ కార్యక్రమానికి జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి రిషికేశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా, తెలంగాణ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ ప్రత్యేక అతిథిగా పాల్గొని సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితం, ఆయన ఆలోచనలు, రాజ్యాంగ విలువల ప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు. సమానత్వం, విద్య, సామాజిక న్యాయం వంటి సిద్ధాంతాలను చిన్నారులలో నాటేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా రిషికేశ్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ప్రసిద్ధ నినాదం విద్యావంతులు, నిర్వహించు,కదిలించు ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యతో పాటు సామాజిక బాధ్యతను కూడా పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, జిట్టా సునీల్ యాదవ్ పిల్లలందరితో భారత రాజ్యాంగ పీఠిక పై ప్రతిజ్ఞ చేయించి, రాజ్యాంగ పరిరక్షణలో ప్రతి పౌరుడి పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దిశగా తమ నిబద్ధతను వ్యక్తం చేశారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

### జయంతి వేడుకల్లో పాల్గొన్న రామన్నపేట సిఐ ఎస్ఐ



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 14:** గ్రామం ఇంద్రపాల్ నగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్ గ్రామ పంచాయతి కార్యాలయం లో ఫొటోకి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మెయిన్ రోడ్డు లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమం లో పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాలవాడ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమాలలో పాల్గొని నివాళులు అర్పించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్ అనంతరం రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ ఐ నాగరాజు అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజలకు రోడ్డు భద్రత గురించి అవగాహనా కల్పించారు. ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ మెంబెర్ లు,అంబేద్కర్ ఉత్సవ కమిటీ ల సభ్యులు, పంచాయతీ సెక్రటరీ రసూల్, అమినోద్దిన్, నర్సింహా వివిధ పార్టీ ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మన కుంకుడుపాముల గ్రామంలో సర్పంచ్ మరియు శ్రీ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 14:** కుంకుడుపాముల గ్రామంలో సర్పంచ్ గొలుసుల సత్తయ్య యాదవ్ ఆధ్వర్యంలో మరియు శ్రీ చైతన్య యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. బాబాసాహెబ్ సమానత్వం, మహిళల అభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. మరియు గ్రామంలో అంబేద్కర్, శివాజీ విగ్రహాలకి తన వంతు సహకారం ఉంటదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల మధుసూదన్ రెడ్డి, సెక్రటరీ శిరీష, వార్డు మెంబర్లు బొక్క నార్మదా కరుణకర్ రెడ్డి,పులిగిల్ల పరమేష్, దుప్పెల్లి స్వాతి నరేష్ ,గ్రామ పెద్దలు బొక్క యాది రెడ్డి, బొక్క శ్రవణ్ కుమార్ రెడ్డి, బొక్క శ్రీనివాస్ రెడ్డి,కన్నెబోయిన సైదులు, మిట్టగడుపుల రాములు, పులిగిల్ల జానయ్య, వలిగొండ నర్సయ్య, గడ్డం అప్పయ్య,గడ్డం కిషోర్, పులిగిల్ల సంపత్, పులిగిల్ల వంశీ,గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ ,గ్రామ అంగన్వాడీ టీచర్ విజయ లలిత , గ్రామ ఆశా వర్కర్ వసంత , గ్రామ పంచాయతీ సిబ్బంది ఎల్లయ్య,గ్రామ యువత,గ్రామ ప్రజలు పాల్గొని నివాళులర్పించారు

# ఉత్తటూర్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు.



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వ వ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు మేడి రాజు ఆధ్వర్యంలో పూలమాలవేసి ఆయన సేవలు ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం యువకులు, పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# తుమ్మల గూడెం గ్రామంలో పేకాట ఆడుతున్న వ్యక్తులు అరెస్టు

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 14:** నిన్న అనగా తేది 13.04.2026 రోజు సాయంత్రం 07.00 గంటల సమయం లో తుమ్మలగూడెం గ్రామ శివారులో ఉన్న మూసి వాగు దగ్గర పేకాట ఆడుతున్నరని సమాచారం రాగా వెంటనే సిఐ రామన్నపేట ఆదేశాను సారం ఎం.వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుల్ మరియు రైటర్ స్వామి నాయక్ మధు కానిస్టేబుల్ లతో కలిసి మూసి వాగు దగ్గర కెళ్ళి చూడగా అక్కడ తుమ్మల గూడెం గ్రామానికి చెందినా 1.మేకల నరేష్ తండ్రి గణేష్, 2..జిట్ట బొయిన రవి o/శీ అంజయ్య, 3.కొమ్మగొని సంజీవ o/శీ బాలయ్య, 4.ఎర్వ సాయి o/శీ సత్తయ్య, 5.పబ్బు అశోక్ o/శీ బాసయ్య,6.వడ్లకొండ మల్లేష్ o/శీ యాదగిరి, 7.పుంటికూర శంకరయ్య o/శీ రాజయ్యలము అందరం కలిసి పేకాట ఆడుతుండగా పోలీసువారు వారిని పట్టుబడి చేసి వారి వద్ద నుండి 9050/- నగదు ను మరియు 6 మొబైల్ ఫోన్ ను మరియు 4 సెట్ల పెకముక్కలను స్వాదినం చేసుకొని అక్కడనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము డి. నాగరాజు ఎస్సై రామన్నపేట.

# బాబాసాహెబ్ డా. భీమ్రావ్ రామ్‌జీ అంబేద్కర్ జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్ ( వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 14:** ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా బడుగు, బలహీన వర్గాల హక్కులకు ఎలాంటి అవరోధాలు కలగకూడదనే ఉద్దేశ్యంతో, వారికి ఖచ్చితమైన భరోసాని, భవిష్యత్తుని ఇచ్చేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని చీూఖ× రాష్ట్ర తెలంగాణ నాయకుడు గొల్ల జాన్ పేర్కొన్నారు. మంగళవారం బాబాసాహెబ్ అంబేద్కర్‌జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి సూరారం అంబేద్కర్ భవన్లో ఆయన ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూసామాజిక న్యాయం, మానవ గౌరవం కోసం తన జీవితమంతా పోరాడిన మహానుభావుడు బాబా సాహెబ్ డా. భీమ్రావ్ రామ్‌జీ అంబేద్కర్ కి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అణగారిన వర్గాలు, దళితులు, వెనుకబడిన తరగతుల హక్కులు, అభ్యున్నతి, గౌరవం కోసం ఆయన చేసిన నిరంతర పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. సమానత్వం, న్యాయం కోసం ఆయన తీసుకున్న ధైర్యవంతమైన నిర్ణయాలు సమాజంలో గొప్ప మార్పుకు నాంది పలికాయని గుర్తు చేశారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా ఆయన చేసిన అపూర్వ సేవలు ఎప్పటికీ మనకు స్ఫూర్తి ప్రసాదిస్తూనే ఉంటాయి, రాజ్యాంగంలో ప్రతిష్ఠించిన సమానత్వ హక్కులు మన సమాజాన్ని సమగ్రంగా, శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు. హక్కులు ఎవ్వరూ ఇచ్చేవి కావు వాటిని సాధించుకోవాలని బాబాసాహెబ్ చూపించిన మార్గమే మా పోరాటంవిద్యలో అసమానత ఉంటే క్యాంపస్‌లో వివక్ష ఉంటే విద్యార్థుల గొంతు అణచివేయబడితే చీూఖ× ఎప్పుడూ ముందుంటుందని వివరించారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం బాబాసాహెబ్ చూపిన దారిలో ముందుకు సాగడం మన బాధ్యత అన్నారు.

# కాగజ్ ఘాట్ గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**మంచాల వెలుతురు ఏప్రిల్ 14:** మంచాల మండలం కాగజ్ ఘాట్ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా గ్రామసర్పంచ్ బాకారం శిల్ప విఆర్ వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంక టేశ్వర రెడ్డి ప్రజాసం ఘాల అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్,మాజీ సర్పంచ్ కందుకూరి జగన్,నాయకులు పంది వెంకటేష్ తదితరులు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ఈ దేశం లౌకిక దేశంగా ఉంది ఈదేశం సంక్షోభంలో లేదంటే అది ఒక భారత రాజ్యాంగం దీనికి ప్రధాన కారణం రాజ్యాంగంలో అన్నివర్గాల ప్రజల అభివృద్ధి కోసం పాటుపడ్డ అం బేద్కర్ కొంతమంది కొందరివాడని అది ఎస్సీ ఎస్టీ బీసీ వాళ్ళని అంటుంటారు ఈదేశంలో అందరి కోసం రాజ్యాంగం రాస్తే కొందరువాడు ఎట్లయితాడు అజ్ఞానులకు అది తెలవదు కనుక అలారు. అని అన్నారు ప్ర తి పౌరుడు అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి అన్నారు కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు వివిధ పార్టీలనాయ కులు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి..

### రవి కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 వెలుతురు:** భారత రాజ్యాంగ నిర్మాత, బహుముఖ ప్రజ్ఞాశాలి, సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్ చౌరస్తాలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేర్లింగంపల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి రవి కుమార్ యాదవ్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమానత్వ సాధనకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన ఆయన ఆశయాలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సింగ్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు కేశవ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షురాలు స్రవంతి, జిల్లా సెక్రటరీ దుర్గాప్రసాద్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, సీనియర్ నాయకులు వెంకటస్వామి రెడ్డి, నరసింహ చారి, ఆంజనేయులు యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయానికి అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శనీయం...మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ...



**కూకట్ పల్లి ఏప్రిల్ 14 వెలుతురు:** భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ నగర్, శివమ్మ కాలనీలలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాలకు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ కూడా పాల్గొని అంబేద్కర్ ఆశయాలను స్మరించారు. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలోని పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగ పరంగా ఎన్నో చట్టాలు తీసుకువచ్చిన మహనీయుడని కొనియాడారు. సామాజిక న్యాయం సాధన కోసం అంబేద్కర్ చేసిన పోరాటం చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, దళిత నాయకులు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

- అందినకాడికి లారీల దగ్గర దోసుకుతింటున్నా ఇసుక ర్యాంప్ కాంట్రాక్టర్లు
- తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నా టీజీఎండీసీ అధికారులు
- ఇసుక ర్యాంప్ లో టీజీఎండీసీ అధికారులు ఉన్న వారి కనుసన్నల్లోనే అక్రమ లోడింగ్ డబ్బులు వసూలు
- టీజీఎండీసీ ఎండీ గారికి పిర్యాదు చేసిన పట్టించుకొని ఉన్నత అధికారి
- అక్రమ లోడింగ్ డబ్బుల గురించి డ్రైవర్ల పై దాడులు
- 5 వ తేదీ న కంప్లైంట్ చేసిన కేసు బుక్ చేయని మహాదేవ్ పూర్ పోలీసులు
- అక్రమ లోడింగ్ డబ్బుల వసూలు అరికట్టేందుకు సర్కారు చర్యలు తీసుకోవాలని లారీ యజమానుల సంఘం డిమాండ్
- అక్రమ లోడింగ్ డబ్బులు వసూలు పై చర్యలు తీసుకోనియడల టీజీఎండీసీ ఆపిస్ ని ముట్టడిస్తామని హెచ్చరిక
- మహాదేవ్ పూర్ బ్రహ్మణపల్లి ఇసుక ర్యాంప్ లో డ్రైవర్ల పై దాడులు
- పోలగోని భాస్కర్ గౌడ్, అధ్యక్షుడు పెద్ద అంబార్ పేట ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్

# జయశంకర్ జిల్లాలో ఇసుక సురుల వసూళ్ల పర్వం



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:** టీజీఎండీసీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇసుక లోడింగ్ ప్రక్రియలో కాంట్రాక్టర్లు యథేచ్ఛగా వసూళ్లకు పాల్పడటం అడ్డగోలుగా అందినకాడికి సొమ్ముచేసుకుంటున్నారు ఐన కూడా ఉన్నత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు. అడ్డగోలుగా ఒక్కొక్క ఇసుక ర్యాంప్ లో రోజుకి లక్షల రూపాయల అవినీతి అంతమేలుతున్నది. అక్కడే ఉన్న టీజీఎండీసీ ా=ూా లు ప్రాజెక్టు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అంటే అధికారులు కూడా కాంట్రాక్టర్లు తో చేతులు కలిపి వసూళ్లకు పాల్పడుతున్నారా అనే అనుమానం వ్యక్తం అవుతున్నది. పలుమార్లు పిర్యాదులు చేసిన పట్టించుకోకుండా చర్యలు తీసుకోకపోవడం వెనక ఉన్న అసలు కారణం ఏంటి? లారీ ఓనర్స్ దగ్గర రోజు లక్షల రూపాయలు అక్రమంగా వసూలు చేస్తుంటే టీజీఎండీసీ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు.

ఇంత అవినీతి ఆరోపణలు వస్తున్నా పట్టించుకోకుండా వదిలివేయడం ఏంటి? కొన్ని ఇసుక ర్యాంప్ లలో ా=ూా లు ఉన్న డ్రైవర్స్ గాని లారీ ఓనర్స్ గాని ఫోన్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు అసలు వాళ్ళు డ్యూటీ లో ఉన్నారా లేరా ఉంటే ఫోన్ ఎందుకు మాట్లాడారు కాంట్రాక్టర్లు డబ్బులు వసూలు చేస్తున్నారు అని ఎంత చెప్పినా పట్టించుకునేనాధుడే లేడు. ఒక్క లారీకి 2500 నుండి 3000 రూపాయలు వసూలు చేస్తున్నారు మళ్ళీ మళ్ళీ ప్రభుత్వం నుండి సుమారుగా 3500 రూపాయలు లోడింగ్ డబ్బులు ప్రభుత్వం చెల్లిస్తున్నది అంటే కాంట్రాక్టర్లు సుమారు గా ఒక్కొక్క లారీ నుండి 6000 నుండి 7000 రూపాయలు తీసుకుంటున్నారు.

ఇసుక కాంట్రాక్టర్లు ఒక్క లారీ రెండు వైపులా వసూలు చేస్తున్నారు. కొన్ని ఇసుక ర్యాంప్ లలో డ్రైవర్ల పై దాడులు చేస్తున్నారు ఐన కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. లారీ యజమానులపై కాంట్రాక్టర్లు వేధింపులు రోజు రోజుకి మితిమీరుతున్నాయి. లోడింగ్ డబ్బులు ఎందుకు ఇవ్వాలి అని ప్రశ్నించిన లారీలను లోడింగ్ చేయకుండా ప్రక్కకు పెట్టించి ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నా ఇసుక ర్యాంపు కాంట్రాక్టర్లు. ఇసుక లారీ ఓనర్స్ దగ్గర టీజీఎండీసీ డీడీ 15650 పేమెంట్ చేసి లోడింగ్ వెళ్లిన ఇసుక లారీ దగ్గర అదనంగా అక్రమంగా దౌర్జనానికి పాల్పడుతూ లోడింగ్ డబ్బులు వసూలు చేయడం లారీ ఓనర్స్ నట్టేట ముంచేస్తున్నారని పలువురు ఇసుక లారీ ఓనర్స్ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. డీడీ పేమెంట్ అమౌంట్ లొనే లోడింగ్ డబ్బులు కాంట డబ్బులు రోడ్డు డ్యామేజ్ పేరుతో +ూ తో సహా పేమెంట్ చేసిన తర్వాత కాంట్రాక్టర్లు అక్రమాలకు పాల్పడుతున్నారు కావున వారిపై చర్యలు తీసుకోవాలని లారీ ఓనర్స్ ని నష్టాలకు గురికాకుండా చూడగలరని మనవి.

1. భూపాలపల్లి జిల్లాలోని ఇసుక ర్యాంప్ లలో లోడింగ్ పేరుతో 1700 రూపాయలు పట్టాకి 1200 రూపాయలు జేసీబీ 200 రూపాయలు వసూలు చేస్తున్నారు.

డబ్బులు ఇవ్వని డ్రైవర్ల పై బ్రహ్మణపల్లి-2 ఇసుక ర్యాంప్ లో 5 వ తేదీ న ప్రవీణ్ అనే లారీ డ్రైవర్ పై దాడి చేసేది ఎం లేక 100 కి కాల్ చేసి ఫిర్యాదు చేయడం జరిగింది పట్టించుకోకుండా వదిలేసి q PO మరియు స్టాక్ యార్డ్ ఇంచార్జి.

2. ములుగు జిల్లాలో ఇసుక ర్యాంపు లలో లోడింగ్ డబ్బులు 1700 రూపాయలు, కాంట దగ్గర 400 రూపాయలు, గ్రామ పంచాయతీ కి అట్టి ఇసుక ర్యాంప్ ని బ్లాక్ లిస్టులో పెట్టి అట్టి ఇసుక కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని మనవి.
3. కరీంనగర్ జిల్లాలో ఇసుక ర్యాంపు లలో లోడింగ్ 1500 రూపాయలు పట్టా కట్టుటకు 1500 రూపాయలు, జేసీబీ కి 200 రూపాయలు వసూలు చేస్తున్నారు.
4. నల్గొండ జిల్లాలో వంగమర్తి ఇసుక ర్యాంపులో లోడింగ్ కి 2000 రూపాయలు, కాంట దగ్గర 200 రూపాయలు, జేసీబీ కి 200 రూపాయలు వసూలు చేస్తున్నారు.
5. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మణుగూరు సైడు ఇసుక ర్యాంప్ లలో 1500 రూపాయల నుండి 2000 రూపాయలు వసూలు చేస్తున్నారు. పట్టా కి 1100 రూపాయలు వసూలు చేస్తున్నారు.
6. టీజీఎండీసీ డీడీ 2025 సంవత్సరం మొదట్లో 14350 రూపాయలు ఉండేది అట్టి డీడీ అమౌంట్ ని నేడు 15650 చేయడం జరిగింది కావున అట్టి లోడింగ్ అమౌంట్ ని తగ్గించాలని మనవి. ఇసుక ర్యాంప్ లలో వెయింగ్ అమౌంట్ తీసుకుంటున్నారు కావున డీడీ అమౌంట్ నుండి తగ్గించగలని లారీ ఓనర్స్ డిమాండ్ చేస్తున్నాము.

**పోలగోని భాస్కర్ గౌడ్, అధ్యక్షుడు పెద్ద అంబార్ పేట ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్**



# అ'సత్యవతి' రాథోడ్ ఖబడ్దార్..

- అవినీతి కూపంలో ఉండి మంత్రి సీతక్కపై విమర్శలా?
- మూర్ఖులు చేసిన ఆరోపణలకు వంత పాడడం సరికాదు
- నీ హయాంలో జరిగిన మొబైళ్ల కొనుగోళ్లపై సీబీఐ విచారణకు సిద్ధమా.?
- నిప్పు లాంటి సీతక్కపై తప్పుడు కూతలు కూస్తే సహించేది లేదు
- ఆరోపణలు వెనక్కి తీసుకోకపోతే తగిన గుణపాఠం చెబుతాం
- సత్యవతి రాథోడ్‌కు కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్ వార్నింగ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:** అంగన్‌వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోళ్లపై నిరాధారమైన, తప్పుడు ఆరోపణలు చేస్తున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ తీరుపై కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మూర్ఖులు చేసే ఆరోపణలకు వంత పాడుతూ, అసత్యాలను ప్రచారం చేయడం దుర్మార్గమని ఆమె మండిపడ్డారు.

2021లో సత్యవతి రాథోడ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో, ఒక్కో అంగన్‌వాడీ మొబైల్‌ను రూ. 9,342 వెచ్చించి కొనుగోలు చేశారు. అత్యంత తక్కువ ప్రమాణాలతో కూడిన ఆ మొబైల్స్ కొనుగోలులో అప్పట్లో మీరు చేసిన అవినీతి ఎంత? ఆనాడు జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా? అని సత్యవతి రాథోడ్‌ను ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా తన సొంత కోడలిని 'టీజీ ఫుడ్స్' ఆర్థిక విభాగంలో నియమించుకున్నది వాస్తవం కాదా? అలాగే, వికలాంగుల శాఖలో తన దగ్గరి బంధువులకు అడ్డదారిలో ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదని ఇందిరాశోభన్ గుర్తు చేశారు. తన స్వగ్రామంలోనే భూ వివాదాల్లో తలదూర్చి, పేదల భూములను కాజేసి, వాటిలో విలాసవంతమైన నివాసాలు ఏర్పాటు చేసుకున్న చరిత్ర సత్యవతి రాథోడ్‌ది అని ఇందిరాశోభన్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నాయకులు అవినీతికి కేరాఫ్ అడ్రస్ అని, అంతులేని అవినీతికి పాల్పడిన వారు నేడు నీతి సూత్రాలు మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. నిప్పులాంటి వ్యక్తిత్వం ఉన్న మంత్రి సీతక్క గారిపై తప్పుడు కూతలు కూస్తే సహించేది లేదని, నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. మంత్రి సీతక్కపై చేసిన అసత్య ఆరోపణలు వెనక్కి తీసుకోకపోతే సత్యవతి రాథోడ్‌కు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని ఇందిరాశోభన్ హెచ్చరించారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన

# వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్





**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:** మంగళవారం రోజున వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్, సుందరయ్య పార్క్ ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వాకర్స్ మరియు వాకర్స్ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 301 గవర్నర్ డా. బి. గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, ముందుగా ప్రెసిడెంట్ ఎస్. మనోహర్ రెడ్డి ని శాలువాతో సత్కరించారు. అలాగే అవీపీ మురళీ కృష్ణ గవర్నర్ ని శాలువాతో సత్కరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అదేవిధంగా పాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ నాగభూషణం ,డీజీఈ శైలజ మోహన్ , పాస్ట్ అవీపీ సంపత్ రెడ్డి , మరియు పాస్ట్ ప్రెసిడెంట్స్ పి.వి. నిరంజన్ రెడ్డి , ఎ. శ్రీనివాస్ రెడ్డి , రాజన్న , శంకర్ రావు కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. బ్రేక్‌ఫాస్ట్ స్పాన్సర్స్ అయిన అశోక్ , కల్మూర్ రాజు మరియు కార్యక్రమంలో పాల్గొన్న అన్ని వాకర్స్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమాన్ని ప్రెసిడెంట్ ఎస్. మనోహర్ రెడ్డి ,సెక్రటరీ ఎం. దశరథ్ ,ట్రెజరర్ రవికుమార్ ఇతరుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందరూ డా. బి.ఆర్. అంబేద్కర్ గారికి పుష్పాంజలి ఘటించి, ఆయన గొప్ప సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా విజయవంతంగా ముగిసింది.

# అంబేద్కర్ పేరు చెప్పి రాజ్యాంగాన్ని దెబ్బతీస్తున్న బీజేపీ ద్వంద్వ వైఖరి బయటపడుతోంది



**డా. రేఖ బోయలపల్లి వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:** భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా జూబ్లీ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో చిన్న శ్రీసైలమ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించామని డా. రేఖ బోయలపల్లి తెలిపారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి, బాబాసాహెబ్ ఆశయమైన సమానత్వం, సేవా భావాన్ని ప్రజల్లో విస్తరించామని పేర్కొన్నారు.

డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారు భారతదేశానికి ఇచ్చిన రాజ్యాంగం కేవలం పుస్తకం కాదు అది దేశ ప్రజల హక్కులకు రక్షణ కవచం. కానీ నేడు బీజేపీ పాలనలో అదే రాజ్యాంగంపై పద్ధతిగా దాడులు జరుగుతున్నాయని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు అంబేద్కర్ జయంతి వేడుకలు చేసుకుంటూ, మరో వైపు ఆయన నిర్మించిన రాజ్యాంగ విలువలను బలహీనపరచడం బీజేపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనం అని ఆమె తీవ్రంగా విమర్శించారు.

సమానత్వం, సామాజిక న్యాయం, సెక్యులరిజం వంటి రాజ్యాంగ మూల్యాలను కాపాడాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వమే వాటిని దెబ్బతీస్తే... దేశ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు.

ఈ నేపథ్యంలో దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రీ రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో నిరంతరం పోరాటం కొనసాగిస్తోందని స్పష్టం చేశారు.

బాబాసాహెబ్ ఆశయాలకు నిజమైన గౌరవం ఇవ్వాలంటే... అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేయాలి, రాజ్యాంగాన్ని కాపాడాలి అని పిలుపునిచ్చారు.

ఇది కేవలం జయంతి కాదు... రాజ్యాంగ రక్షణకు ఒక సంకల్పం.

# ఢిల్లీలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించిన బిజెపి వనపర్తి జిల్లా ఇంచార్జి బొక్క బాల్ రెడ్డి





**న్యూఢిల్లీ వెలుతురు ఏప్రిల్ 14:** భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం రోజున ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ గారి విగ్రహానికి బిజెపి వనపర్తి జిల్లా ఇంచార్జి బొక్క బాల్ రెడ్డి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేతకు ఈ సందర్భంగా మా వినమ్ర నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వంసమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం దిశగా కట్టుబడి పని చేస్తోందన్నారు. మనందరం కలిసి అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించాలని , భారతీయ జనతా పార్టీ తరపున ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com